RNI:TS-28-0030298

తెలంగాణ డైలీ న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 283 గురువారం, నవంబర్ 05, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

తెలంగాణ ప్రగతిలో యాదవుల
భాగస్వామ్యం అవసరం

: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, నవంబరు 4: యాదవులు కొరగానే తమ ప్రభుత్వం సదర్ సమ్మేళనాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇది యాదవులకే కాదని.. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి ఆత్మగౌరవ సమ్మేళనమని పేర్కొన్నారు. యాదవ సోదరులందరికీ సదర్ సమ్మేళన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో ఈరోజు (బుధవారం) హైదరాబాద్ స్టేడియంలో శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. యాదవ సోదరుల ఆత్మగౌరవానికి ఎక్కడా లోటు లేకుండా చూసే బాధ్యత తమదని మాటిచ్చారు. దేశంలో తెలంగాణను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలబెట్టా లనే దే తమ ప్రయత్నమని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. మూసీ అభివృద్ధి, మెట్రో విస్తరణ, భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని.. ఇందుకు యాదవ సోదరుల సహ కారం ఉండాలని కోరారు. హైదరాబాద్ నగరంలో ఇప్పటి గోల్కొండ కోట ఒకనాటి గొల్లంకొండ అని ప్రస్తావించారు. యాదవ సోదరుల సహకారంతోనే హైదరాబాద్ నగరం ఇంతగా అభివృద్ధి చెందిందని అన్నారు. దేశంలో వివిధ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చిన వారిని యాదవ సోదరులు ఆదరించి అక్కున చేర్చుకున్నారని చెప్పుకొచ్చారు. గతంలో ఏ ముఖ్యమంత్రి సదర్ సమ్మేళనాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించాలనే ఆలోచన చేయలేదని పేర్కొన్నారు.సదర్ సమ్మేళనం నిర్వహణకు తమ ప్రభుత్వంలో రూ. 5 కోట్లు మంజూరు చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. తెలంగాణలో తాము కులగణన చేసి
చూపించామని ఉద్ఘాటించారు.

భూ సర్వేలో అవకతవకలకు
తావులేకుండా చర్యలు

: మంత్రి పొంగులేటి



హైదరాబాద్, నవంబరు 4 : వచ్చే ఏడాదిలోగా రాష్ట్రంలోని ప్రతి అంగుళం భూమికి సమగ్ర సర్వే నిర్వహిస్తామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. భూ సర్వేలో అవకతవకలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల సమక్షంలోనే భూముల రీసర్వే చేపట్టాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. భూమి ఉన్న ప్రతి రైతుకు ఆధార్ తరహాలో భద్రతతో కూడిన భూ రికార్డులు ఇస్తున్నామని తెలిపారు. ఈరోజు (బుధవారం) మేడ్చల్ కలెక్టరేట్‌లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా భూ సర్వే, రెవెన్యూ అంశాలపై మంత్రి పొంగులేటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక విషయాలపై దిశానిర్దేశం చేశారు.వివాదరహిత భూములు, పక్కా హద్దులతో కొత్త పాస్‌బుక్కులు అందించడమే తమ లక్ష్యమని మంత్రి పొంగులేటి వ్యాఖ్యాని ంచారు. సర్వే జరిగే గ్రామాల్లో ప్రతిరోజూ తహసీల్దార్లు పర్యటించాలని ఆదేశించారు. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు వారానికోసారి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని మార్గనిర్దేశం చేశారు. సుమారు 125 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో భారీస్థాయిలో సమగ్ర భూ సర్వే నిర్వహిస్తున్నామని వెల్లడించారు.

తెలంగాణను గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా
తీర్చిదిద్దడమే లక్ష్యం

: భట్టి విక్రమార్క



హైదరాబాద్, నవంబరు 4 : తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో డీప్‌టెక్, సాంకేతిక ఆవిష్కరణలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ?ఈరోజు (బుధవారం) బేగంపేట ఐటీసీ కాకతీయ హోటల్లో వేదుకలు, తెలంగాణ డీప్‌టెక్ లీడర్‌షిప్ సమ్మిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భట్టి విక్రమార్క హాజరై, మాట్లాడారు. పరిశోధనలు ప్రయోగశాలలకే పరిమితం కాకుండా ప్రజలకు ఉపయోగపడే ఉత్పత్తులుగా మారాలని మార్గనిర్దేశం చేశారు.డీప్‌టెక్ అభివృద్ధికి హైదరాబాద్‌లో అపారమైన అవకాశాలు ఉన్నాయని భట్టి విక్రమార్క వెల్లడించారు. సాఫ్ట్‌వేర్, ఫార్మా, బయోటెక్, ఏరోస్పేస్ రంగాల సమన్వయంతో ముందడుగు వేస్తున్నామని తెలిపారు. పరిశ్రమలు, పరిశోధకులు, ప్రభుత్వ శాఖల సమన్వయంతో పనిచేయాలని సూచించారు.యువ స్టార్టప్‌లకు ఉమ్మడి పరీక్షా కేంద్రాలు, సులభతర ధ్రువీకరణ విధానాలు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. కొత్త ఆవిష్కరణలకు ప్రభుత్వం, పరిశ్రమలు అండగా నిలవాలని అన్నారు. విజయ వంతమైన ప్రయోగాలను విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. పునరుత్పాదక విద్యుత్ వినియోగం, విద్యుత్ నిల్వ, స్మార్ట్ గ్రిడ్ వ్యవస్థల్లో సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించాలని చెప్పుకొచ్చారు.వైద్య రంగంలో వ్యాధులను ముందుగానే గుర్తించే ఆధునిక సాంకేతిక పరికరాలు అందుబాటులోకి రావాలని భట్టి విక్రమార్క అభిలాషించారు. రైతులకు తక్కువ ఖర్చుతో ఉప యోగపడే సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.

"చెన్నైలో సుప్రీంకోర్టు బెంచ్.."
ప్రధాని మోడీకి విజయ్ కీలక డిమాండ్..!



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధా నాలతో ఉత్తరాదికీ, దక్షిణాదికీ మధ్య గ్యాప్ పెరుగు తుందన్న ఆరోపణలు ఇప్పటికే ఉన్నా యి. ముఖ్యంగా పార్లమెంట్, సుప్రీం కోర్టు, ఇతర సంస్థలన్నీ ఢిల్లీలో కేంద్రీకృతం చేసుకుంటే, దక్షి ణాది రాష్ట్రాలకు అవి అందుబాటులో లేకుండా పోతున్నాయన్న ఆందోళన ఇక్కడి నేతల్లో కనిపిస్తుంటుంది. ఇదే క్రమంలో తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్.. ఇప్పుడు ఇలాంటిదే ఓ వాదనను తెరపైకి తెచ్చారు. ఈ మేరకు ప్రధాని మోడీ ముందు విజయ్ కీలక డిమాండ్ పెట్టారు.సుప్రీంకోర్టు ఢిల్లీలో ఉండటం వల్ల దక్షిణాది రాష్ట్రాల నుంచి కక్షిదారులు ప్రతీసారీ హస్తినకు వెళ్లాల్సి రావడం ఇబ్బందిగా మారిందని సీఎం విజయ్.. ప్రధాని మోడీ దృష్టికి తెచ్చారు. కాబట్టి చెన్నైలో సుప్రీంకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ విజయ్ ప్రధాని మోదీకి ఓ లేఖ రాశారు. ఇది తమిళనాడు యొక్క దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్ అని ఇందులో గుర్తుచేశారు. దీన్ని మొదటిసారిగా 1980లో లేవనెత్తారని విజయ్ తన లేఖలో పేర్కొన్నారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 130ను ఈ సందర్భంగా ప్రధానికి రాసిన లేఖలో విజయ్ ప్రస్తావించారు. దక్షిణ భారతదేశంలోని వ్యాజ్య దారులు పరిష్కారం కోసం న్యూఢిల్లీకి ప్రయాణించవలసి వస్తోందని, తెలిపారు.

'ఉదయం 11 గంటలకే ఆయన
నోటి నుంచి మద్యం వాసన'

: రాహుల్ షాకింగ్ కామెంట్స్!



పంజాబ్ : పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఊపం దుకుంటున్న వేళ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆమ్ ఆద్మీపార్టీ ప్రభుత్వాపై, పంజాబ్ ము ఖ్యమంత్రి భగవంత్ మాన్‌పై సెన్సేషనల్ కామె ంట్స్ చేశారు. సంగ్రూర్ లో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్న రాహుల్ గాంధీ.. పంజా బ్‌లోని లా అండ్ ఆర్డర్, డ్రగ్స్ సమస్య, గ్యాంగ్‌స్టర్ వ్యవస్థపై నిప్పులు చెరిగారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ వ్యక్తిగత అలవాట్లను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. "గతంలో భగవంత్ మాన్ లోక్‌సభలో నా పక్కనే కూర్చునేవారు. ఆయన నాతో జోకులు చెప్తున్న సమయంలో ఉదయం 11 గంటలకే ఆయన నోటి నుంచి మద్యం వాసన వచ్చేది. మద్యం తాగడం ఆయన వ్యక్తిగత విషయమే కావచ్చు. కానీ మీరు పంజాబ్‌లో డ్రగ్స్, మత్తు లేని వ్యవస్థ కోసం పోరాడాలనుకుంటే.. రోజు సాయంత్రం వేళల్లో స్వయంగా మత్తులో మునిగిపోయే వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉంటే అది ఎలా సాధ్యమవుతుంది?" అని రాహుల్ గాంధీ నేరుగా ప్రశ్నించారు. పంజాబ్ ప్రజల బాధలను అర్థం చేసుకునే ముఖ్యమంత్రి రాష్ట్రానికి అవసరమని రాహుల్ పేర్కొన్నారు.

తెలంగాణ నీటి హక్కులపై రాజీ పడుతున్నారా..?
సీఎం రేవంత్ వైఖరిపై కవిత విమర్శలు



హైదరాబాద్, నవంబరు 4 :పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వ వైఖరిని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశాల్లో సమ్మక్క సాగర్ నుంచి గోదావరి--కావేరి అనుసంధానాన్ని కోరుతూనే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలవరం--బనకచర్ల ప్రాజెక్టుకు అంగీకారం తెలిపారని ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన 250 టీఎంసీల గోదావరి జలాల హక్కులకు నష్టం కలగవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాజెక్టుపై కేంద్రంతో జరిగే సంప్రది ంపుల నుంచి వైదొలగి, ప్రధానికి వ్యతిరేక లేఖ రాయాలని సీఎం రేవంత్‌ను డిమాండ్ చేశారు.పోలవరం--బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వం భిన్నమైన వైఖరిని అనుసరిస్తోందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. నదీ జలాల వినియోగం, గోదావరి జలాల పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన విధానం లేదని ఆరోపించారు. నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ సమావేశాల్లో రాష్ట్ర అధికారులు ఒక అభిప్రాయం వ్యక్తం చేస్తుండగా.. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర హోం శాఖ మంత్రి ఆధ్వర్యంలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల కౌన్సిల్ సమావేశంలో పోలవరం--బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు సమ్మతి తెలిపారని గుర్తు చేసారు. ఈ రెండు వైఖరులు పరస్పర విరుద్ధంగా ఉన్నాయని అన్నారు.కండక్టర్ ప్రవళిక తల్లికి ఉద్యోగం.. కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, తరపున రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియామెలిక పెట్టిన బిగ్ బాస్.. త్రిగుణ్‌కి రివేంజ్, శ్వేతకి రివార్డ్‌రాధికా ఆప్టే కామెంట్స్‌పై ఎస్‌కేఎన్ ఫైర్... నువ్వు చేసింది మర్చిపోయావా అంటూ నెటిజన్స్ కౌంటర్‌శ్రీలంకలో క్యాసినో ఆడిన నిహారిక కొణిదెల.. వీడియో బయటపెట్టిన జేడీ చక్రవర్తి.. పాదాభివందనం చేసిన మెగా డాటర్ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశాల్లో అధికారులు పాల్గొని గోదావరి--కావేరి నదుల అనుసంధానాన్ని సమ్మక్క సాగర్ తుపాకులగూడెం నుంచి చేపట్టాలని కోరుతున్నారని కవిత వివరించారు. అయితే అదే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలవరం--బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు అంగీకారం తెలిపినట్లు ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన కీలకమైన అంశంపై ప్రభుత్వం ఒకే విధానంతో ముందుకు వెళ్లడం లేదని విమర్శించారు.

అమెరికా కాంగ్రెస్‌లో డెమోక్రాట్‌ల ఆధిపత్యం..
వీటో అంటూ ట్రంప్ సంచలన పోస్ట్..



అమెరికా: అమెరికా మధ్యంతర ఎన్నికల్లో డెమోక్రాట్‌లు ఘన విజయం సాధించారు. సెనేట్‌తో పాటు ప్రతినిధుల సభలోనూ మెజారిటీ సాధించి రిపబ్లికన్‌ల ఆధిపత్యానికి తెరదించారు. దీంతో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు రాజకీయంగా కీలక సవాలు ఎదురుకానుంది. వచ్చే రెండేళ్ల పాటు ఆయన ప్రభుత్వ నిర్ణయాలపై డెమోక్రా ట్‌లు గట్టి నిఘా పెట్టే అవకాశం ఉంది. ఈ నేప థ్యంలో ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో 'వీటో' అని రాసి ఉన్న ఎరుపు రంగు రిపబ్లికన్ టోపీ ఫొటోను పోస్ట్ చేశారు2026 నవంబర్ 3న జరిగిన మధ్యంతర ఎన్నికల్లో డెమోక్రాట్‌లు అనూహ్య విజయాలు సాధించారు. తాజా లెక్కల ప్రకారం సెనేట్‌లో 100 స్థానాలకు గాను 53 స్థానాలను గెలుచుకున్నారు. ప్రతినిధుల సభలోనూ మెజారిటీకి అవస రమైన 218 స్థానాల మార్కును దాటి 220 స్థానాలను కైవసం చేసుకున్నారు. దీంతో రెండు సభల్లోనూ డెమోక్రాట్‌లకు ఆధిపత్యం లభించింది. టెక్సాస్, కాన్సాస్, సౌత్ కరోలినా వంటి సంప్రదాయ రిపబ్లికన్ ఆధిపత్య రాష్ట్రాల్లోనూ డెమోక్రాట్‌లు విజయాలు సాధించడం ఈ ఎన్నికల్లో ప్రత్యేకతగా నిలిచింది. నార్త్ కరోలినా, ఒహాయో రాష్ట్రాల్లోనూ సెనేట్ స్థానాలను గెలుచుకున్నారు ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ట్రంప్ సోషల్ మీడియాలో స్పందించారు .

శ్రీలంక కొలంబో పోర్టులో
నిలిచిపోయిన రూ.60 కోట్ల మిర్చి..

? సీఎం చంద్రబాబు




అమరావతి: మిర్చి రైతులు, ఎగుమతిదారులు ఎదుర్కొంటున్న సమస్యపై సీఎం చంద్రబాబునాయుడు చొరవ తీసుకున్నారు. శ్రీలంక కొలంబో పోర్టులో నిలిచిపోయిన మిర్చి కంటైనర్లను త్వరగా ఇక్కడ రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్రానికి లేఖ రాశారు. మిర్చి తేమ విషయంలో నిర్దేశిత ప్రమాణాలను పాటించ లేదనే కారణంతో అక్కడ కంటైనర్లను నిలిపివేశారు. దీంతో సుమారు రూ. 60 కోట్ల విలువైన భారీ మిర్చి సరుకు ఎటూ కదల్లేక పోర్టులోనే ఉండిపోయింది.దీంతో మిర్చి రైతులు, ఎగుమతుదారులు, వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.ఒక వైపు మురసు తుఫాన్ ప్రభావంపై ఫోకస్ చేస్తూనే మరోవైపు మిర్చి రైతులు, ఎగుమతిదారులు ఎదుర్కొం టున్న సమస్యపై దృష్టి సారించారు. ఈ విషయంలో కేంద్రం జోక్యాన్ని కోరారు. సమస్యకు ముగింపు పలకాలని విజ్ఞప్తి చేయ డం జరిగింది. శ్రీలంకలోని కొలంబో పోర్టులో నిలిచిపో యిన మిర్చి కంటైనర్ల సమస్యను పరిష్కరించాలని కోరుతూ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు ఓ లేఖ రాశారు.ఏపీ నుంచి చైనా, బంగ్లాదేశ్, ఇండోనేషియా, థాయ్ లాండ్, సింగపూర్ కుపోయాయి.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు..

● అవగాహన కార్యక్రమంలో షీ టీం ఇన్చార్జ్ నర్సింలు



బొంరేస్ పేట్, నవంబర్ 05 (తెలంగాణ డైలీ న్యూస్) :
సైబర్ మోసాల పట్ల కార్మికులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కలిగించిన పరిగి షీ టీం ఇంచార్జ్ నర్సింలు, బృందం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్ర, పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు, బొంరేస్ పేట్ మండలం మైల్వార్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థుల కు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల, గంజాయి, డ్రగ్స్, వంటి మాదకద్ర వ్యాలు, మహిళలపై జరుగుతున్న దాడులు, డ్రంక్ అండ్ డ్రైవ్, వంటి అంశాలపై షీ టీం కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా షీ టీం అధికారులు మాట్లాడు తూ.. విద్యార్థినులు, యువతులు, మహిళల రక్షణే ధ్యేయంగా సర్కారు వేర్వేరుగా షీటీం, భరోసా వ్యవస్థను అందుబాటు లోకి తీసుకువచ్చింది. ఈ రెండింటి విధానాలు వేరైనా ఆడపడుచులకు భద్రత, న్యాయం, వైద్యంతో పాటు మానసిక ధైర్యాన్ని అందిస్తున్నాయి. ఆకతాయిల ఆగడాలు, వారి వికృత చేష్టలతో బాధపడుతున్నామని విద్యార్థినులు, యువతులు, మహిళలు ఫిర్యాదు చేస్తే షీటీం బృందాలు మఫ్టీలో రంగంలోకి దిగుతాయి. నిఘా పెట్టి ఆకతాయిలను వలపన్ని పట్టుకుంటార న్నారు. ప్రాంతం,టైమ్? ఇవన్నీ ఫిర్యాదులో తెలియజేస్తే పోలీసులే అన్నీ చూసుకుంటారు. ఆకతాయిల నుంచి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తెలెత్తకుండా చర్యలు చేపడతమని ఆయన తెలిపారు.

– బాల్య వివాహాలు నేరం
చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారు. లైంగిక సంపర్కంతో బాటు, గర్భవతులు కావడం, హెచ్.ఐ.వి, రక్త హీనత సోకడానికీ, భగంధరమనే వ్యాధిరావడానికి అవకాశం ఎక్కువ ఉంది. ఈ బాలికలకు హోదా శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, లైంగిక వేధింపులకు గురవుతారు. బాల్య వివాహాలతో చదువు ఆగిపోవడం, వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుంది. లేత వయస్సులో ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అధిక శాతంలో సంభవిస్తాయి

– మత్తు పదార్థాలు హానికరం
మత్తు పదార్థాలు, గంజాయి శరీరానికి హాని చేస్తుంది. జీవితాలను అంధకారంలోకి నెట్టి వేస్తాయని పేర్కొన్నారు. క్షణికవేశంలో చేసిన పోరపాట్లకు జీవితాంతం పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. గంజాయికి అలవాటుపడి మానుకోలేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్‌లో ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, సాగు, విక్రయాలను చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్ మెంట్, షీ టీం, సభ్యులు సావిత్రి, శోభా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై దాడి అమానుషం.. దోషులను కఠినంగా శిక్షించాలి..

● మహిళలపై దాడి అమానుషం: తీవ్రంగా ఖండిస్తున్నాం

● మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



పరిగి, నవంబర్ 1 (తెలంగాణ డైలీ న్యూస్) :
హైదరాబాద్‌లోని బాలాపూర్ పరిసర ప్రాంతంలో మహిళలపై జరిగిన దాడి ఘటనను పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో మహిళలపై దాడులకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. మతం పేరుతో మహిళలపై దాడులు చేయడం అత్యంత ఆందోళనకరమని, ఇలాంటి ఘటనలు నాగరిక సమాజంలో ఏమాత్రం ఆమోదయోగ్యం కావని ఆయన పేర్కొన్నారు. మతాల పేరుతో మహిళలపై దాడి చేసిన నిందితులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఆయన పోలీసు యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని కొప్పుల మహేష్ రెడ్డి గుర్తుచేశారు. దేశంలో నివసించే ప్రతి ఒక్కరూ ఇతరుల మత విశ్వాసాలను, హక్కులను వ్యక్తిగత గౌరవాన్ని తప్పనిసరిగా గౌరవించాల్సిన బాధ్యత ఉందన్నారు. సమాజంలో ఏవైనా అభ్యంతరాలు లేదా అనుమానాలు ఉంటే, సంబంధిత పోలీసుల దృష్టికి తీసుకెళ్లి చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలి తప్ప, ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదని ఆయన స్పష్టం చేశారు.చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అభాగ్యులైన మహిళలపై భౌతిక దాడులకు పాల్పడటం ఏమాత్రం సమర్థనీయం కాదని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం కలిగిస్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బాలాపూర్ లో జరిగిన ఈ అమానుష ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీస్ యంత్రాంగం తక్షణమే స్పందించాలని ఆయన కోరారు. బాధిత మహిళలకు పూర్తి స్థాయిలో రక్షణ కల్పించడంతో పాటు, వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.?ఈ దాడికి పాల్పడిన వారిని, వెనుక ఉన్న శక్తులను వెంటనే గుర్తించి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఎవరూ ఇలాంటి చర్యలకు ఒడిగట్టకుండా కఠినమైన శిక్షలు అమలు చేయాలని స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాల ప్రజలు సోదరభావంతో, సమైక్యంగా మరియు ప్రశాంతమైన వాతావరణంలో జీవిస్తున్నారని ఆయన చెప్పారు. అటువంటి ప్రశాంత వాతావరణాన్ని కాపాడాల్సిన గురుతర బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందన్నారు.సమాజంలో శాంతి భద్రతలను పాడేసేలా మతాల పేరుతో దాడులు చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకూడదని ఆయన పేర్కొన్నారు. మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి ఒక్కరికీ రక్షణ కల్పించే విధంగా చర్యలు ఉండాలన్నారు. మహిళలపై దాడులు ఏ మతం పేరుతో జరిగినా, ఎవరు చేసినా సహించేది లేదని ఆయన హెచ్చరించారు. బాధిత మహిళలకు తక్షణమే పూర్తి న్యాయం జరగాలని మరియు సమాజంలో మత సామరస్యం వెల్లివిరియాలని కొప్పుల మహేష్ రెడ్డి పిలుపునిచ్చారు.

కండక్టర్ ప్రవళికకు ఘన నివాళులు.

● కండక్టర్ ప్రవళిక మృతి అత్యంత విషాదకరం..

● టిజేఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్

పరిగి, నవంబర్ 05 (తెలంగాణ డైలీ న్యూస్) :
మణుగూరు ఆర్టీసీ డిపోకు చెందిన కండక్టర్ ప్రవళిక దుర్మరణం పట్ల పరిగి బస్టాండ్ ఆవరణలో ఘనంగా నివాళులు అర్పించారు. గత నెల 24వ తేదీన విధి నిర్వహణలో ఉన్న కండక్టర్ ప్రవళికను ఒక ప్రయాణికురాలు (బస్సు) నుంచి కిందకు తోసివేయడంతో, ఆమె కాళ్లపై నుంచి బస్సు చక్రాలు వెళ్లాయి. తీవ్రంగా గాయపడిన ఆమె కొత్తపేటలోని సాయి సంజీవిని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగా తెలంగాణ జాతీయ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ మాట్లాడుతూ... "ఆర్టీసీలో పనిచేస్తున్న ప్రవళిక తండ్రి గతంలో మరణించడంతో, ఏడాది క్రితమే ఆమె కండక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. విధి నిర్వహణలో ఉన్న ఆమె ఇలా దారుణంగా మరణించడం అత్యంత విషాదకరం. ఉన్న ఒక్క కూతురు కూడా దూరమవ్వడంతో తల్లి ఆవేదన వర్ణనాతీతంగా మారింది. ప్రవళిక మృతికి కారణమైన ప్రయాణికురాలిపై కఠిన చర్యలు తీసుకుని తీవ్రంగా శిక్షించాలి. బాధిత కుటుంబానికి ఒక కోటి రూపాయల పరిహారం అందించడంతో పాటు, ఒక ఇల్లు



మరియు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి" అని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ నివాళి కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రవళిక ఆత్మకు శాంతి చేకూరాలని నిమిషం పాటు మౌనం పాటించారు.

రెండుమూడు వందలు డిపాజిట్ చేసి స్పానర్లు తీసుకుంటాడు



హైదరాబాద్ : వాటితో ఏం చేస్తాడో తెలిస్తే షాకే!కష్టపడి గ్రాడ్యుయేషన్ పూర్తిచేశాడు. ఇంకా ఉన్నత చదువులు చదవాలనుకొని ఎంబీఏ మొదటి సంవత్సరంలో చేరాడు. చదువుతో పాటు జల్సాలపై మోజు పెరిగింది. ఫలితంగా చదువును గాలికొదిలి జులాయిగా తిరగడం ప్రారంభించాడు. చదువు పూర్తి చేయకపోయినా, అతని దగ్గర సంపాదనకు మాత్రం కొదవలేదు. వివిధ ప్రాంతాల్లో పంచర్ షాపుల వద్దకు వెళ్లి కొంత డబ్బు పూచీకత్తుగా పెట్టి బోల్ట్‌లు బిగించే స్పానర్లు తీసుకెళ్లేవాడు. మాట తప్పకుండా వాటిని జాగ్రత్తగా సదరు షాపులో అప్పగించి, ఇచ్చిన డబ్బు తీసుకెళ్లేవాడు. అందులో ఆదాయమార్గం ఏముంది అనే డౌట్ రాకుండా ఉండదు. తీసుకెళ్లిన స్పానర్లతో ఏమైనా మెకానిక్ పనిచేసేవాడేమో అనుకుంటున్నారా! అస్సలు కానేకాదు. మరి ఆ చిన్నపాటి పనిముట్లతో అతను చేస్తున్న పనేంటి? అది అతన్ని కటకటాల్లోకి ఎలా నెట్టింది?.జల్సాలకు అలవాటు పడి చెడుమార్గంలో హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్ ఓవైసీ పురాకు చెందిన 23 ఏళ్ల సోబన్ అలీ ఖాన్ ఎంబీఏ మొదటి సంవత్సరంలో జల్సాలకు అలవాటు పడి చోరీల బాటపట్టాడు. నగరంలో రోడ్ల పక్కన, అపార్ట్‌మెంట్ల వద్ద పార్కింగ్ చేసిన కార్లే టార్గెట్‌గా రెక్కీ చేసేవాడు. స్పేర్ వీల్ చోరీల కోసం సోబన్ అలీఖాన్ ఓ కొత్త పంథాను ఎంచుకున్నాడు.ముందుగా పార్క్ చేసిన ఖరీదైన కార్ల కోసం రెక్కీ నిర్వహించేవాడు. అనంతరం సమీపంలోని పంక్చర్ షాపుల వద్దకు వెళ్లి తన వాహనానికి పంక్చర్ అయిందని నమ్మించి, రూ.200 - రూ.300 సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించి, వీల్స్ తొలగించే పనిముట్లను తీసుకునేవాడు. వాటితో నిమిషాల వ్యవధిలోనే టార్గెట్ చేసిన కార్ల స్పేర్ వీల్స్ తొలగించి, ఆ పనిముట్లను తిరిగి పంక్చర్ షాపుల్లో ఇచ్చి తన డిపాజిట్ సొమ్మును వెనక్కి తీసుకునేవాడు. ఇలా దాదాపు 15కు పైగా స్పేర్ వీల్స్ చోరీలు చేశాడు. ఎక్కడా తనపై అనుమానం రాకుండా అప్రమత్తంగా వ్యవహరించాడు.అయితే హైదరాబాద్? నగరంలో ఖరీదైన కార్ల స్పేర్ వీల్స్ చోరీలపై వరుసగా ఫిర్యాదులు రావడంతో పోలీసులు రంగంలోకి దిగారు. చోరీలు జరిగిన ప్రాంతాల వద్దనున్న సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. విచారణలో భాగంగా స్పేర్? వీల్స్?ను సోబన్ అలీ ఖాన్ చోరీ చేసినట్లుగా గుర్తించి అరెస్ట్ చేశారు. నిందితుడిపై అప్పటికే 11 కేసులున్నట్లు విచారణలో తేలింది."శోభన్? అలీఖాన్? అనే యువకుడు మాసాబ్?ట్యాంక్?లో ఉంటున్నాడు. ఎంబీఏ మధ్యలోనే ఆపేసి దొంగతనాలు చేయటం మొదలుపెట్టాడు. ఇలా హైదరాబాద్?లోని 11 పోలీస్? స్టేషన్ల పరిధిలో చోరీలు చేశాడు. సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్ట్? చేశారు" - రామయ్య, గుడిమల్కాపూర్ సీఐవిలువైన స్పేర్? వీల్స్?నిందితుడి వద్ద నుంచి దాదాపు రూ.7 లక్షలకుపైగా విలువైన 15 స్పేర్ వీల్స్, వాటి రిమ్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులు తమ కార్లను సురక్షితమైన ప్రాంతాల్లో, నిఘా ఉన్న ప్రదేశాల్లో పార్క్ చేయాలని సూచించారు. పార్కింగ్ ప్రాంతాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే సమాచారమివ్వాలని విజ్ఞప్తి చేశారు.

సొంత నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు

● రూ.2.5 లక్షలతో ప్లాంట్ నిర్మించిన సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి

● గ్రామస్తులకు రూ.5కే 20 లీటర్ల శుద్ధి చేసిన తాగునీరు

● ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ ప్రత్యేక చొరవ

దోమ, నవంబర్ 05 (తెలంగాణ డైలీ న్యూస్) :
గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులోకి తీసు కురావాలనే సంకల్పంతో సర్పంచ్ పట్లోళ్ల సత్యనారాయణ రెడ్డి ప్రత్యేక చొరవ చూపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి తన సొంత నిధులు రూ.2.5 లక్షలు వెచ్చించి దోర్నాలపల్లిలో నూతనంగా మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు.



గ్రామాభివృద్ధిలో భాగంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిస్తూ ఈ ప్లాంట్ నిర్మాణం చేపట్టారు.ఈ ప్లాంట్ ద్వారా గ్రామస్తులకు 20 లీటర్ల మినరల్ వాటర్ క్యాన్‌ను కేవలం రూ.5కే అందించనున్నారు. బయట నుంచి తాగునీటిని కొనుగోలు చేయాల్సిన అవసరం లేకుండా గ్రామంలోనే తక్కువ ధరకు శుద్ధి చేసిన నీరు అందుబాటులోకి రావడం ప్రజలకు ప్రయోజనకరంగా మారనుంది. ముఖ్యంగా నిత్యం తాగునీటి కోసం ఖర్చు చేసే కుటుంబాలకు ఈ ఏర్పాటు ఆర్థికంగా ఊరటనివ్వనుంది.గ్రామంలో ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించడంలో ప్రజాప్రతినిధుల చొరవ ఎంత ముఖ్యమో ఈ కార్యక్రమం చాటిచెబుతోంది. ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడ కుండా సొంతంగా రూ.2.5 లక్షలు వెచ్చించి తాగునీటి ప్లాంట్ ఏర్పాటు చేయడం గ్రామస్తుల నుంచి ప్రశంసలు అందు కుంటోంది. తక్కువ ధరకు నీరు అందించాలనే నిర్ణయంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పరి మహిపాల్, గ్రామ పెద్దలు నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, దాసరి శ్రీనివాస్, నాగేందర్ రెడ్డి, ఓంకార్, బచ్చలి వెంకటయ్య, హరిజన్ వెంకయ్య, దామోదర్ రెడ్డి, చిట్యాల రాములు, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం జిల్లాలో మత్స్యకార సొసైటీ సభ్యులను రక్షించబోయి ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది గల్లంతు

ఖమ్మం జిల్లా, నవంబరు 4 : ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బేతుపల్లి చెరువు వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. ఎస్డీఆర్ఎఫ్ బృందం ఉన్న రెండు బోట్లు గల్లంతయ్యాయి. తొలుత బేతుపల్లి చెరువులో 8మంది మత్స్యకార సొసైటీ సభ్యులు చిక్కుకుపోయారు. వీరిని కాపాడేందుకు ఎస్డీఆర్ఎఫ్ () సిబ్బంది వెళ్లారు. ముందుగా ముగ్గురిని ఎస్డీఆర్ఎఫ్ బృందం కాపాడింది. మరో ఐదుగురిని కాపాడే ప్రయత్నంలో అలుగులో రెండు ఎస్డీఆర్ఎఫ్ బోట్లు గల్లంతయ్యాయి. ప్రమాద సమయంలో రెండు బోట్లలో 11మంది ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది ఉన్నట్లు సమాచారం. ఎస్డీఆర్ఎఫ్ బృందం కోసం మరో బోటు సాయంతో మరో సిబ్బంది గాలిస్తున్నారు..తకుముందు, ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బేతుపల్లి చెరువులో నీటిలో 8 మంది మత్స్యకార సొసైటీ సభ్యులు చిక్కుకుపోయారు.సొసైటీ సభ్యులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చేందుకు రెస్క్యూ టీమ్ వెళ్లింది. చెరువులో గల్లంతైన ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చేందుకు చేపడుతున్న సహాయక చర్యలను ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ పర్యవేక్షిస్తున్నారు.

275వ డివిజన్ అధ్యక్షులు వరగాని వాసు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొలన్ హన్మంత్ రెడ్డి



/కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని నియోజకవర్గంలోని 275వ డివిజన్ బండారి లేఔట్ డివిజన్ అధ్యక్షులు వరగాని వాసు జన్మదిన వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై, ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరగాని వాసు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, బొమ్మ వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి రఫియా బేగమ్, నిజాంపేట్ సర్కిల్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా కడియాల, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రమేష్ బాబు, బిక్కన్ షా, ఆలేటి శ్రీనివాస్, కల్లోజి రవి, రామ్ చందర్ నాయక్, జితేందర్ రెడ్డి, బాల బ్రహ్మచారి, యశోద, శ్రీదేవి, లక్ష్మి, నవ్య తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మిథిలా నగర్‌లో టిప్పర్ల బీభత్సం.. ప్రజల ప్రాణాలతో చెలగాటం!

నిజాంపేట్ విలేకరి ప్రగతి నగర్ ,మిథిలా నగర్



నిబంధనలు గాలికి.. రక్షణ లేకుండా రోడ్లపై తిరుగుతున్న భారీ టిప్పర్లు -- అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం! పరిసర ప్రాంతాల్లో భారీ టిప్పర్ల రాకపోకలు స్థానిక ప్రజలకు తీవ్ర భయాందోళన కలిగిస్తున్నాయి. ఇష్టానుసారంగా రోడ్లపై తిరుగుతున్న టిప్పర్ల కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు బిక్కుబిక్కుమం టూ ప్రయాణిస్తున్నారు. ముఖ్యంగా కొన్ని టిప్పర్లు ఎలాంటి సరైన డోర్లు, భద్రతా ఏర్పాట్లు లేకుండా నిర్మాణ వ్యర్థాలు, మట్టి, రాళ్లను తరలిస్తున్నట్లు కనిపిస్తోంది. దీనివల్ల రోడ్డుపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల ఇదే ప్రాంతంలో ఒక అపార్ట్‌మెంట్‌ను టిప్పర్ ఢీకొట్టిన ఘటన కూడా చోటుచేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.భారీ వాహనాల్లో సరైన కవర్లు, డోర్లు, భద్రతా ఏర్పాట్లు లేకుండా నిర్మాణ వ్యర్థాలను తరలించడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి ఇలాంటి వాహనాలపై తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు.

రాజేంద్రనగర్‌లో తెలంగాణ రక్షణ సేనలో చేరికలు

హైదర్‌షాకోట్‌లో బీఆర్ఎస్ పార్టీని వీడి తెలంగాణ రక్షణ సేనలో చేరిన బుప్పి శివకుమార్



నవంబర్ 4 రిపోర్టర్ : రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని హైదర్‌షాకోట్ 123వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీని వీడి బుప్పి శివకుమార్ తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ అసెంబ్లీ ఇన్‌చార్జి నీరుడు సర్వేష్ ముదిరాజ్, నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ చేరిక కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా నీరుడు సర్వేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో తెలంగాణ రక్షణ సేన పార్టీ బలోపేతం అవుతోందని అన్నారు. ప్రజల మద్దతుతో పార్టీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాళీ మందిర్‌కు చెందిన నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో ఇద్దరి మహిళల దారుణ హత్య



హైదరాబాద్, నవంబరు 4 : హైదరాబాద్‌లోని మీర్‌పేట్‌లో ఇద్దరు మహిళలను ఓ వ్యక్తి అత్యంత దారుణంగా చంపేశాడు. ఈ డబుల్ మర్డర్స్ స్థానికంగా కలకలం సృష్టించాయి. కుటుంబ కలహాల కారణంగానే కుటుంబంలోని ఇద్దరు మహిళలపై అల్లుడు సిద్ధిక్ కత్తితో విచక్షణ రహితంగా దాడి చేసి హత్య చేశాడు. మృతిచెందిన వారిలో బి. నిరంజన్ (అత్త), యూసుఫ్ బావమరిది భార్య రేష్మ ఉన్నారు. సిద్ధిక్‌తో తమకు ప్రాణహాని ఉందని తమకు రక్షణ కల్పించాలని ఈరోజు (బుధవారం) ఉదయం మీర్‌పేట్ పోలీసులను బాధిత కుటుంబం ఆశ్రయించిన విషయం తెలిసిందే.తమ ఫ్యామిలీకి రక్షణ కల్పించడంలో పోలీసులు విఫలమయ్యారని బాధితులు ఆరోపిస్తున్నారు. మహిళలను చంపేసిన అనంతరం సిద్ధిక్ ఘటనా స్థలం నుంచి పరారయ్యాడు. ఈ ఘటనపై సమాచారం అందగానే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ హత్యలకు గల కారణాలపై పోలీసులు ఆరా స్తున్నారు. సిద్ధిక్ కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు.

ఎక్సైజ్ అధికారుల 'మామూళ్ల' మత్తు.. పల్లెల్లో 'బెల్ట్' చిచ్చులు..

- మామూళ్ల మత్తులో జోగుతున్న ఎక్సైజ్ అధికారులు.
- ప్రజాసంఘాలు, పౌరుల తీవ్ర ఆగ్రహం.
- ప్రత్యేక ఆటోల్లో గ్రామాలకు ఎక్స్‌ప్రెస్ సరఫరా.
- ఛిద్రమవుతున్న సామాన్య కుటుంబాలు.



పరిగి, నవంబర్ 05 (తెలంగాణ డైలీ న్యూస్) :
తెలంగాణ డైలీ న్యూస్: ఎక్సైజ్' నిర్లక్ష్యం తీవ్రం: విచ్చలవిడిగా అక్రమ మద్యం దందా.. పచ్చని పల్లెల్లో 'బెల్ట్' మంటలు.. వైన్ షాపులను తలపిస్తున్న గ్రామీణ కిరాణా కొట్టులు.. 24 గంటలూ అందుబాటులో మందు ఎంఆర్పి కంటే అధిక ధరకు విక్రయాలు. క్వార్టర్‌కు రూ.30 దాకా అదనపు వసూళ్లు వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్య వైఖరి పరాకాష్టకు చేరింది. పచ్చని పల్లెలు అక్రమ మద్యం మహమ్మారితో కుదేలవుతుంటే, సంబంధిత అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో జోగుతున్నారనే విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. తాగడానికి గుక్కెడు సురక్షితమైన నీళ్లు దొరకని మారుమూల తండాలు, గ్రామాల్లో సైతం మద్యం ఏరులై పారుతోంది అంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. మద్యం వ్యాపారంలో ఆరితేరిన అక్రమార్కులు చట్టాలను, నిబంధనలను బొందపెట్టి దర్జాగా తమ వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంపై సామాన్య ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు మండిపడుతున్నారు.

– కిరాణా షాపులా? వైన్ షాపులా?

పరిగి నియోజకవర్గ పరిధిలోని ప్రతి చిన్న గ్రామంలోనూ పేరుకే కిరాణా దుకాణాలు సాగుతున్నాయి. కానీ, లోపల మాత్రం దర్జాగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. చిన్నపాటి పాకల నుంచి పెద్ద కిరాణా కొట్టుల వరకు అన్ని చోట్లా అన్ని రకాల బ్రాండ్ల మద్యం విక్రయిస్తున్నారు. ఇళ్లలోనే పెద్ద పెద్ద ఫ్రిడ్జ్-లు ఏర్పాటు చేసి మరీ చల్లటి బీర్లు, క్వార్టర్లు అందుబాటులో ఉంచుతున్నారు. నిబంధనల ప్రకారం వేళాపాల ఉండాలి కానీ, ఇక్కడ 24 గంటలూ అర్ధరాత్రి వరకు సిట్టింగ్‌లు పెట్టి విచ్చలవిడిగా విక్రయాలు జరుపుతున్నారు. అసలు ఇవి కిరాణా దుకాణాలా లేక అధికారిక వైన్ షాపులా అనే సందేహం గ్రామస్తులకు కలుగుతోంది. ప్రశాంతంగా ఉండే పల్లెలు రాత్రి వేళల్లో తాగుబోతుల అల్లర్లతో అశాంతికి నిలయాలుగా మారుతున్నాయి.

– ధనార్జనే ధ్యేయం.. దోపిడీయే గమ్యం!

ధనార్జనే ధ్యేయంగా పెట్టుకున్న అక్రమ మద్యం వ్యాపారులు సామాన్యుల జేబులను గుల్ల చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మద్యం దొరకడమే అరుదు అనే పరిస్థితిని ఆసరాగా చేసుకుని, ప్రతి క్వార్టర్ సీసాపై రూ. 20 నుంచి రూ. 30 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. నాణ్యమైన ఆహార ధాన్యాలు దొరకకపోయినా, అన్ని రకాల లిక్కర్ బ్రాండ్లు పల్లెల్లో లభిస్తుండటం ఎక్సైజ్ అధికారుల పనితీరుకు నిదర్శనమని పౌరులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు.

– ప్రత్యేక ఆటోల్లో 'ఎక్స్‌ప్రెస్' సరఫరా!

ఈ మధ్య నూతనంగా టెండర్లు దక్కించుకున్న కొందరు మద్యం సిండికేట్ వ్యాపారులు గ్రామీణ ప్రాంతాలకు మద్యం సరఫరా చేసేందుకు ప్రత్యేకంగా పరిగి కేంద్రంగా ఒక నెట్‌వర్క్ నడుపు తున్నారనే తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. పరిగిలోని ఒక రిటైల్ షాప్ నుండి నిత్యం ప్రత్యేక ఆటోల్లో మద్యం కాటన్లు నింపి మారుమూల గ్రామాలకు పంపిస్తున్నారు. ?ఈ అక్రమ రవాణా దర్జాగా ప్రధాన రహదారుల గుండా సాగుతున్నా ఎక్సైజ్ తనిఖీ బృందాలు కనీసం కన్ను ఎత్తి చూడకపోవడం అనేక అనుమా నాలకు తావిస్తోంది. ఈ రవాణా సహాయంతో గ్రామీణ బెల్ట్ షాపు నిర్వాహకులు మరింత రెచ్చిపోయి దందా నడుపుతున్నారు.

– ఛిద్రమవుతున్న సామాన్య కుటుంబాలు

అక్రమ మద్యం పచ్చని సంసారాల్లో తీవ్ర చిచ్చు పెడుతోంది. ఊరూరా బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా వెలియడంతో ?రెక్కాడితే గానీ డొక్కాడని కూలీలు, యువత పొద్దంతా కష్టపడి సంపాదించి న సొమ్ము మొత్తాన్ని సాయంత్రానికి మద్యానికే తగలేస్తున్నారు. ఇళ్లలో రోజువారీ ఖర్చులకు, పిల్లల చదువులకు డబ్బులు లేక ఇల్లాళ్లు కన్నీరుమున్నీరవుతున్నారు. మద్యం మత్తులో రోజూ గొడవలు పడుతూ, పగలు-రాత్రి తేడా లేకుండా పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతూ జైళ్ల పాలవుతున్నారు. ఉపాధి వెతుక్కోవాల్సిన వయసులో యువకులు పగలే తాగుడుకు బానిసలై భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారు.

– మామూళ్ల మత్తులో అధికారులు – ప్రజాసంఘాల అగ్రహం

గ్రామాల్లో బెల్ట్ షాపుల వల్ల జరుగుతున్న నష్టాలపై గ్రామ పంచాయతీల నుంచి, పౌరుల నుంచి ఎన్ని ఫిర్యాదులు వెళ్లినా ఎక్సైజ్ అధికారులు మాత్రం ఉలకరు, పలకరు. ప్రతి నెలా నిర్దిష్టమైన ముడుపులు, మామూళ్లు అందుతుండటం వల్లే అధికా రులు అక్రమార్కులపై చర్యలు తీసుకోవడానికి వెనకాడు తున్నారని స్థానిక ప్రజాసంఘాలు, ఎమ్మార్పీఎస్, బిసి, గిరిజన యువజన సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ?పరిగి ఎక్సైజ్ శాఖ అధికారులు అక్రమ మద్యం విక్రయాలను అరికట్టడానికి పనిచేస్తున్నట్లు లేదు, వ్యాపారులకు రక్షణగా ఉంటూ ఆ దందాను ప్రోత్సహిస్తున్నట్లుంది అని స్థానిక ప్రజాసం ఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ?పరిగి నియోజక వర్గంలో వెలిసిన బెల్ట్ షాపులపై ఎక్సైజ్ ఉన్నతాధికారులు మరియు జిల్లా కలెక్టర్ తక్షణమే దృష్టి సారించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

– ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను రంగంలోకి దించాలి.

గ్రామాలకు మద్యం రవాణా చేస్తున్న ఆటోలను, సరుకును జప్తు చేసి వ్యాపారులపై కఠిన చట్టపరమైన కేసులు నమోదు చేయాలి. మామూళ్లకు అలవాటు పడి విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న స్థానిక ఎక్సైజ్ సిబ్బందిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి. పల్లెల్లో ప్రశాంతతను కాపాడటానికి, సామాన్య కుటుంబాల జీవితాలను నిలబెట్టడానికి ఎక్సైజ్ శాఖ తక్షణమే చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఎక్సైజ్ కార్యాలయ ముట్టడి కార్యక్రమం చేపడతామని ప్రజాసంఘాలు, గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభం.

- పట్టించుకోని అధికారులు,
- భయాందోళనలో ప్రజలు..



పరిగి, నవంబర్ 05 (తెలంగాణ డైలీ న్యూస్) : విద్యుత్ శాఖ అధి
కారుల ఉదాసీనత, తీవ్రమైన నిర్లక్ష్య వైఖరి వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొ స్తుందోనని స్థానిక కాలనీవాసులు భయపడిపోతున్నారు. వివరాల్లోకి వెళ్తే...వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పరిధిలోని ఒక వార్డులో గత 15 రోజుల క్రితం విద్యుత్ శాఖ సిబ్బంది నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో శిథిలావస్థకు చేరి, కూలిపో యేందుకు సిద్ధంగా ఉన్న ఒక పాత విద్యుత్ స్తంభాన్ని త్వరలోనే తొలగిస్తామని అధికారులు చెప్పారు. అయితే, ఆ పాత స్తంభాన్ని తొలగించకపోగా, ప్రమాదకరంగా ఒక వైపునకు వంపి (వంచి) అలాగే వదిలేశారు. గత రెండు వారాలుగా ఆ వంగిపోయిన విద్యుత్ స్తంభం ఏ క్షణంలోనైనా కిందపడేలా ఉండటంతో కాలనీ ప్రజలు నిత్యం నరకం చూస్తున్నారు. ఈ విషయమై విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, విన్నవించినా వారు కనీసం పట్టించుకోవడం లేదని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల బాధ్యతారా హిత్యంపై కాలనీ ప్రజలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.

– కౌన్సిలర్ చెప్పినా స్పందన శూన్యం...

ఈ ప్రమాదకర పరిస్థితిపై కాలనీవాసులు స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీ ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకున్న కౌన్సిలర్ శ్రీనివాస్ వెంటనే విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి, ఆ స్తంభాన్ని తొలగించాలని కో రారు. ప్రజాప్రతినిధి స్వయంగా అధికారుల దృష్టికి తీసు కెళ్లినప్పటికీ, విద్యుత్ శాఖ అధికారులు మాత్రం రాతి గుండెతో వ్యవహరిస్తూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

– ప్రమాదం జరిగితే బాధ్యులెవరు?

కాలనీ వీధుల్లో చిన్న పిల్లలు, వృద్ధులు, వాహనదారులు నిత్యం తిరుగుతుంటారు. గాలివాన వచ్చినా లేదా ప్రమాదవశాత్తు ఆ వంగిన స్తంభం ఎవరిపైనైనా కూలిపోతే జరిగే ప్రాణనష్టానికి, ఆస్తి నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారని కాలనీవాసులు ఘాటుగా ప్రశ్నిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యంగా నిలిచిన ఆ స్తంభాన్ని తక్షణమే తొలగించి, నూతన స్తంభానికి విద్యుత్ సరఫరాను క్రమబద్ధీకరించాలని కాలనీవాసులు డిమాం డ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పంది ంచి, తగిన చర్యలు తీసుకోకపోతే విద్యుత్ శాఖ కార్యాలయం ముందు ఆందోళన బాట పడతామని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు.

జొన్నగిరిలో త్వరలో భారీ స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్

ట్రివేణి లాయిడ్స్ స్వర్ణగిరి ఆధ్వర్యంలో నిర్వహణ

తుగ్గలి, నవంబర్ 4
క్రీడాకారుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు క్రికెట్ క్రీడాకారులలో ఐక్యత, ఉత్సాహాన్ని ప్రోత్సహించేందుకు ట్రివేణి లాయిడ్స్ స్వర్ణగిరి (గోల్డ్ మైన్స్)ఆధ్వర్యంలో జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో త్వరలో భారీ స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు సంస్థ ఏజీఎం కోటేశ్వరరావు, పీఆర్వో రాజేష్ తెలిపారు.
ఈ టోర్నమెంట్‌లో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న క్రికెట్ క్రీడాకారులు 11 మంది సభ్యులతో ఒక జట్టును ఏర్పాటు చేసుకుని, జట్టు సభ్యుల పేర్లను ముందుగా నమోదు చేయించుకోవాలని సూచించారు. జట్ల నమోదు ప్రక్రియ పూర్తయిన అనంతరం ఎన్ని జట్లు పాల్గొంటున్నాయనే వివరాలను సంస్థ యాజమాన్యానికి తెలియజేసి, టోర్నమెంట్ నిర్వహణ తేదీతో పాటు విజేతలకు అందించే బహుమతులను ప్రకటిస్తామని వెల్లడించారు.ఇదిలా ఉండగా, పోటీల నిర్వహణకు అనువుగా జొన్నగిరి హైస్కూల్ క్రీడా మైదానాన్ని సిద్ధం చేసే పనులు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. మైదానం తయారీ, ఇతర ఏర్పాట్లకు కొంత సమయం పట్టే అవకాశం ఉందన్నారు.క్రీడల పట్ల ఆసక్తి ఉన్న క్రికెట్ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో ముందుకొచ్చి జట్లను నమోదు చేసుకుని, ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని కోటేశ్వరరావు, రాజేష్ కోరారు.

గురువారం, నవంబర్ 05, 2026
తెలంగాణ డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు తెలుగు దినపత్రిక

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు!

హైదరాబాద్ :
మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు పేరు ఖరారైనట్లు తెలిసింది. మంగళవారం దిల్లీలో జరిగిన పార్లమెంటరీ బోర్డు సమావేశం సందర్భంగా ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఒకటి, రెండు రోజుల్లో రాంచందర్‌రావు అభ్యర్థిత్వాన్ని ఆ పార్టీ అధినాయకత్వం అధికారికంగా ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి.గత అనుభవాన్ని పరిశీలించిన అధిష్ఠానంరెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసేందుకు భారతీయ జనతా పార్టీ గత కొద్దిరోజులుగా కసరత్తు ముమ్మరం చేసింది. త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయాలనుకునే వారి పేర్లను సేకరించింది. ఒక్కో స్థానం నుంచి నలుగురి పేర్లతో అధిష్ఠానానికి ఆశావహుల లిస్ట్ పంపించారు.పలు అంతర్గత సర్వే రిపోర్టులను సమీక్షించి, రాష్ట్ర నాయకులతో సంప్రదించిన తర్వాత కేంద్ర నాయకత్వం మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ స్థానానికి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావును ఖరారు చేసినట్లు తెలిసింది. ఈ నియోజకవర్గంలో ఆయనకు గతంలో ఉన్న అనుభవం కారణంగా అంతర్గత సర్వేలు అనుకూలంగా ఉండడంతో రాష్ట్ర అధ్యక్షుడిని ఇక్కడి నుంచి పోటీలో నిలపాలని



పార్టీ నిర్ణయించినట్లు సమాచారం.ఉత్తర తెలంగాణ నుంచి బీసీ అభ్యర్థేవరంగల్-ఖమ్మం-నల్గొండ స్థానం నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఎవరనేది మరో రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇక్కడ బీసీ అభ్యర్థికే అవకాశం ఇవ్వాలని పార్టీ అధినాయకత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో డాక్టర్ వన్నాల వెంకట రమణతో పాటు రిటైర్డ్ ఉపాధ్యాయుడు భిక్షం గౌడ్ పేరును పార్టీ పరిశీలిస్తున్నట్లు సమాచారం. భిక్షం గౌడ్ సైతం త్వరలోనే బీజేపీలో చేరే అవకాశం ఉందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.బీఆర్ఎస్ ఇంకా తేల్చలేదుతెలంగాణలో అధికార పార్టీ కాంగ్రెస్ ఇప్పటికే రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించింది. హైదరాబాద్-రంగారెడ్డి-ఖమ్మం-నల్గొండ నుంచి రాంరెడ్డి సర్వోత్తమ్? రెడ్డిలను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ప్రకటించింది. తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ నుంచి పాలకూరి అశోక్? గౌడ్?ను ఆయన సిట్టింగ్ స్థానం నుంచి అభ్యర్థిగా ప్రకటించారు. ఇక బీఆర్ఎస్ ఇప్పటి వరకు అభ్యర్థులను ప్రకటించలేదు.ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చునని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. రెండు పట్టభద్రుల స్థానాల్లోని అర్హులు ఓటు కోసం ఈ నెల 6 వరకు ఫారం-18 సమర్పించాలని సీఈవో తెలిపారు. నవంబర్ 6వ తేదీ వరకు అందిన దరఖాస్తులను పరిశీలించి 25వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. ఓటర్ల డ్రాఫ్ట్ ప్రచురించిన తర్వాత ఈ నెల 25 నుంచి డిసెంబరు 10 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల సమయంలో కూడా ఓటు దరఖాస్తు చేసుకోవచ్చునని వెల్లడించారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిశీలించి డిసెంబరు 30న పట్టభద్రుల ఓటర్ల తుది జాబితా ప్రచురణ చేస్తారు. తుది జాబితా ప్రకటించిన తర్వాత కూడా నామినేషన్ల గడువు చివరి రోజు వరకు పట్టభద్రులు తమ ఓటును రిజిస్టర్ చేసుకోవడానికి దరఖాస్తుకు అవకాశం ఉందని తెలిపారు.

సింగరేణి డిస్మిస్డ్ ఉద్యోగులకు మరో అవకాశం



కాకతీయఖని(భూపాలపల్లి):
భూపాలపల్లి సింగరేణి ఏరియాలో డిస్మిస్డ్ ఉద్యోగులకు సంస్థ మరో అవకాశం కల్పించిందని ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గైర్హాజరు కారణంగా 2023 నుంచి 2025 మధ్య విధుల నుంచి తొలగింపునకు గురైన వారిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకునేందుకు సంస్థ సిద్ధమైనట్టు పేర్కొన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వెల్లడించిందని తెలిపారు.ఇందుకు హైపవర్ కమిటీ ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. 2026 ఏప్రిల్ నాటికి 46ఏళ్ల వయసు కలిగి ఉండటంతో పాటు గత ఐదేళ్లలో ఏవైనా రెండేళ్లలో కనీసం 100 మస్టర్లు పూర్తి చేసిన వారు ఈ పునఃని యామకానికి అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులు వైద్యపరంగా ఫిట్‌గా ఉండా లలని, ఈనెల 14లోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

కరీంనగర్, వరంగల్ మధ్య 16 డీలక్స్ బస్సులు



హనుమకొండ: కరీంనగర్ నుంచి వరంగల్‌కు 16 డీలక్స్ నాన్‌స్టాప్ బస్సుల సేవలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సౌకర్యం కల్పించే లక్ష్యంతో ఈ సర్వీస్‌లను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఉద యం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ బస్సులు రాకపోకలు సాగనున్నాయి.ఈ డీలక్స్ నాన్‌స్టాప్ బస్సుల్లో మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణ సౌకర్యం వర్తించదు. సాధారణ బస్సులతో పోలిస్తే డీలక్స్ నాన్ స్టాప్ సర్వీసుల్లో ప్రయాణ సమయం తగ్గనుంది. డిపోలో 115 బస్సులు వరంగల్ -2 డిపో పరిధిలో ప్రస్తుతం కొత్త సర్వీస్‌లతో కలిపి మొత్తం 115 బస్సులు అందుబాటులో ఉన్నాయి.

ఆర్టీసీ కండక్టర్ ప్రవళిక మృతి - సీఎం సంతాపం - రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా

హైదరాబాద్ :టికెట్ చిల్లర విషయంలో ఆర్టీసీ బస్సులో తలెత్తిన వివాదం మహిళా కండక్టర్ ప్రాణాలను బలిగొంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు డిపోనకు చెందిన కండక్టర్ గుండ్ల ప్రవళిక చికిత్స పొందుతూ మృతి చెందింది. చిల్లర విషయంలో కండక్టర్ ప్రవళికకు మరో మహిళా ప్రయాణికురాలితో తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో కోపంతో ఊగిపోయిన మహిళా ప్రయాణికురాలు, కదులుతున్న బస్సులోంచి కండక్టర్ ప్రవళికను బయటకు నెట్టేసింది. అనూహ్యంగా కిందపడిపోయిన కండక్టర్ కాళ్లపై నుంచి బస్సు వెనక చక్రాలు వెళ్లడంతో రెండు కాళ్లు నలిగిపోయాయి.పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రవళిక ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మంగళవారం తుదిశ్వాస విడిచింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా



ఆసుపత్రికి తరలించారు. కాగా కండక్టర్ ప్రవళిక మృతి పట్ల ఆర్టీసీ కార్మికులు, యూనియన్ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని, ఆర్థిక సహాయంతో పాటు కుటుంబానికి అవసరమైన సహకారం అందించాలని యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీఎం సంతాపంకండక్టర్ గుండ్ల ప్రవళిక మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. ప్రవళిక కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ముఖ్యమంత్రి కార్యాలయం పేర్కొంది.రూ. 10 లక్షల ఎక్స్?గ్రేషియా ప్రకటనమణుగూరు డిపో ఆర్టీసీ కండక్టర్ ప్రవళిక మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం, ఆర్టీసీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మరోవైపు ప్రవళిక కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించింది. ఆమె తల్లికి ఉద్యోగంతో పాటు, ఇంటిని మంజూరు చేస్తామని తెలిపింది. ప్రవళిక మృతిపట్ల టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె అకాల మరణం ఆర్టీసీకి తీరని లోటని తెలిపారు. ప్రవళిక కుటుంబానికి అండగా ఉంటామని నాగిరెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీతో ఆయన మాట్లాడారు. ప్రవళిక మృతికి నిరసనగా ఖమ్మం రీజియన్? వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు బంద్?కు పిలుపునిచ్చారు. బస్సులు నడవకపోవడంతో దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అసలేం జరిగిందంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మిట్టగూడెంనకు చెందిన ఓ ప్రయాణికురాలు గత నెల 25న మణుగూరు నుంచి భద్రాచలం వైపు వెళ్తున్న మణుగూరు ఆర్టీసీ డిపోనకు చెందిన పల్లె వెలుగు బస్సు ఎక్కారు. ఆమెతో పాటు ఉన్న బాలుడికి టికెట్ తీసుకోవాలని మహిళా కండక్టర్ చెప్పారు.

ఢిల్లీ నాయకుల ముందు రాష్ట్ర నేతలు వణికిపోతున్నారు: కేటీఆర్ ఘాటు విమర్శలు

హైదరాబాద్ : కాంగ్రెస్, బీజేపీలపై కేటీఆర్ ఘాటు విమర్శలు కాంగ్రెస్ సంచులు మోసే పార్టీ, బీజేపీ చెప్పులు మోసే పార్టీ అంటూ ఘాటు వ్యాఖ్యలు తెలంగాణకు కేంద్రం ఏం ఇచ్చిందని అమిత్ షాను ప్రశ్నించిన కేటీఆర్ రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలపై విమర్శలు కాంగ్రెస్, బీజేపీ రెండూ తెలంగాణకు అన్యాయం చేస్తున్న పార్టీలేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఢిల్లీ నాయకుల ముందు రాష్ట్ర నేతలు వణికిపోతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ సంచులు మోసే పార్టీ అయితే.. బీజేపీ చెప్పులు మోసే పార్టీ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు.అమిత్ షా హైదరాబాద్‌కు వస్తే బండి సంజయ్ బాడీగార్డ్‌లా వ్యవహరించారని కేటీఆర్ విమర్శించారు. ప్రియాంక గాంధీ భద్రతా సిబ్బంది



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పక్కకు నెట్టేశారని ఆరోపించారు. కేంద్ర మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ కరీంనగర్ ప్రజల గౌరవాన్ని దిగజార్చవద్దని హితవు పలికా రు. తనకంటే చిన్నవాడైన అమిత్ షాకు రాంచ ందర్‌రావు కాళ్లకు నమస్కరించడమేంటని ప్రశ్నించారు. అమిత్ షా తెలంగాణకు వచ్చి చేతులు ఊపుకుంటూ వెళ్లిపోయారని, రాష్ట్రానికి ఏం ఇచ్చారని కేటీఆర్ నిలదీశారు. ఒక్క మెట్రో ప్రాజెక్టు, జాతీబండి సంజయ్ కరీంనగర్ ప్రజల గౌరవాన్ని య ప్రాజెక్టు లేదా విద్యాసం స్థనైనా మంజూరు చేశారా అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి తరచూ ఢిల్లీ పర్యటనలు చేస్తూ రాజకీయ ప్రయోజనాల కోసమే తాపత్రయ పడుతున్నారని విమర్శించారు. వారానికి రెండుసార్లు ఢిల్లీకి వెళుతూ ఆయన 'ఈఎంఐ ముఖ్యమంత్రి'గా మారిపోయారని ఎద్దేవా చేశారు. అడవులు నరికే వీరప్పన్‌ను అటవీశాఖ మంత్రిని చేసినట్లుగా.. భూములు అమ్మే బ్రోకర్‌ను ముఖ్యమంత్రిని చేస్తే ఎలా ఉంటుందో అలా ఉందని రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

కేసీఆర్‌కు పేరు వస్తుందనే నీళ్లివ్వడం లేదు

హైదరాబాద్ :తెలంగాణ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ బాన్సువాడ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్నది కాలం తెచ్చిన కరవు కాదని, ఇది పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిపెట్టిన కరవని ఆయన విమర్శించారు. పలువురు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలతో కూడిన ప్రతినిధి బృందం భూపాలపల్లి జిల్లా మహదేవపూర్‌లోని మేడిగడ్డ బ్యారేజీని సందర్శించింది. ఈ సందర్భంగా బ్యారేజీ స్థితిగతులను, నీటి లభ్యతను వారు పరిశీలించారు.అనంతరం వేముల ప్రశాంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందన్న కుట్రతోనే కాంగ్రెస్ ప్రభుత్వం మేడిగడ్డ నుంచి నీటిని



ఎత్తిపోయడం లేదని ఆరోపించారు. బ్యారేజీ వద్ద పుష్కలంగా నీరు అందుబాటులో ఉన్నప్పటికీ, వాటిని ఉద్దేశపూర్వకంగా సముద్రం పాలు చేస్తున్నారని మండిపడ్డారు. నిత్యం సుమారు 22,000 క్యూసెక్కుల నీరు వృథాగా పోతోందని, ఈ నీటిని పంపింగ్ చేస్తే రైతుల పంటలను కాపాడవచ్చని ఆయన అన్నారు.బ్యారేజీ కూలిపోయిందని ప్రభుత్వం చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని, 85 పిల్లర్లు పటిష్ఠంగానే ఉన్నాయని ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నీటిని ఎత్తిపోయకపోతే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో పెద్ద ఎత్తున 'రైతు పోరుబాట' నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ పర్యటనలో మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గంప గోవర్ధన్, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులకు ఊరట: తెలంగాణలో ఎమ్మెల్సీ ఓటు నమోదు గడువు పొడిగింపు



హైదరాబాద్ :తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు గడువును ఎన్నికల సంఘం పొడిగించింది. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల అర్హులైన పట్టభద్రులు నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ వరకు తమ ఓటును నమోదు చేసుకునే అవకాశం లభించింది.ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ, మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గాలకు ఈ గడువు పొడిగింపు వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా సర్వర్ సమస్యల కారణంగా ఆన్‌లైన్ పోర్టల్ మొరాయించడంతో, పలు రాజకీయ పార్టీలు, పట్టభద్రుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. వాస్తవానికి దరఖాస్తులకు నవంబర్ 6 ఆఖరి తేదీ అయినప్పటికీ, తాజా పరిస్థితుల దృష్ట్యా ఆ గడువును పొడిగించారు.

ఏపీపీఎస్సీ గ్రూప్-1 స్కామ్.. ఏపీ, తెలంగాణలో ఈడీ మెరుపుదాడులు

హైదరాబాద్ :ఏపీపీఎస్సీ గ్రూప్-1 కేసులో ఈడీ దూకుడు
మాజీ ఐపీఎస్ పీఎస్ఆర్ ఆంజనేయులు నివాసంలోనూ సోదాలు
మనీ లాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు
ఏపీపీఎస్సీ గ్రూప్-1 కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఈ ఉదయం నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తోంది.ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఏపీపీఎస్సీ మాజీ కార్యదర్శి, మాజీ ఐపీఎస్ పీఎస్ఆర్ ఆంజనేయులు నివాసంతో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్‌లోని పలు ప్రాంతాలు, మంగళగిరి సమీపంలోని హాయ్‌ల్యాండ్ రిసార్ట్ సహా మొత్తం ఏడు చోట్ల ఈ తనిఖీలు జరుగుతున్నాయి. ఆంజనేయులు, క్యామ్‌సైన్ మీడియా, ఇతర ప్రైవేట్ సంస్థల మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీలపై ఈడీ అధికారులు దృష్టి సారించారు.గత ప్రభుత్వ హయాంలో 2018లో 169 గ్రూప్-1 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశారు. 2020లో మెయిన్స్ పరీక్ష నిర్వహించారు. అయితే, జవాబు పత్రాల మూల్యాంకనంలో భారీగా అక్రమాలు



జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై విచారణ జరిపిన సిట్... మంగళగిరి వద్ద హాయ్‌ల్యాండ్ రిసార్ట్‌లో 84 రోజుల పాటు మూల్యాంకనం చేశారని, అర్హత లేని 66 మందితో జవాబు పత్రాలను దిద్దించారని తన నివేదికలో తేల్చింది.ఈ మూల్యాంకనం కోసం క్యామ్‌సైన్ మీడియాకు రూ.1.14 కోట్లు, ఇతర సంస్థలకు రూ.1.38 కోట్లు చెల్లించినట్టు సిట్ గుర్తించింది. ఈ నివేదిక ఆధారంగా 2025 ఏప్రిల్‌లో పోలీసులు కేసు నమోదు చేయగా, గతంలో పీఎస్ఆర్ ఆంజనేయులు, క్యామ్‌సైన్ మీడియా డైరెక్టర్‌ను అరెస్ట్ చేశారు. సిట్ దర్యాప్తు నివేదిక ఆధారంగానే, ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద కేసు నమోదు చేసి, తాజాగా సోదాలు చేపట్టింది.

తెలంగాణ డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు
తెలుగు దినపత్రిక
గురువారం, నవంబర్ 05, 2026

జనరల్ న్యూస్

తొలి వన్డేకు టీమిండియా ప్లేయింగ్ 11 ఫిక్స్..?



టీ20 సిరీస్ తర్వాత భారత్ ఇప్పుడు న్యూజిలాండ్‌తో ఐదు వన్డేల సిరీస్ ఆడనుంది. తొలి వన్డేకు ముందు ఆటగాళ్లంతా సన్నాహాల్లో నిమగ్నమయ్యారు. కివీస్‌ను ఈ ఫార్మాట్‌లో ఓడించడం సులువు కాదు.టాప్-4 బ్యాటర్లలో మార్పు లేనట్లే..తొలి వన్డేలో భారత బ్యాటింగ్ ఆర్డర్ దాదాపు సెట్ అయినట్లు కనిపిస్తోంది. ఓపెనింగ్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో పాటు అనుభవజ్ఞుడైన రోహిత్ శర్మ బరిలోకి దిగడం ఖాయం. వెస్టిండీస్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో ఈ ఇద్దరూ అద్భుతంగా రాణించారు. అయితే విదేశీ గడ్డపై, న్యూజిలాండ్‌లో రోహిత్ ఎలా ఆడతాడనే దానిపై ఆసక్తి నెలకొంది.

మూడో స్థానంలో విరాట్ కోహ్లీ (ఆడతాడు. కివీస్‌పై కూడా ధనాధన్ ఇన్నింగ్స్ ఆశిస్తున్నారు. వైస్ కెప్టెన్ (శ్రేయస్ అయ్యర్ () నాలుగో స్థానంలో వస్తాడు. 2026 ఆసియా క్రీడల కారణంగా అతడు వెస్టిండీస్ సిరీస్‌లో ఆడలేదు.మిడిలార్డర్‌లో రాహుల్, అక్షర్, నితీశ్, నమన్..టాప్-4 తర్వాత ఐదో స్థానంలో వికెట్ కీపర్ కేఎల్ రాహుల్ (ఖూ ఝష్ణబశ్రీ) రావచ్చు. గత వన్డే సిరీస్‌లో అతడికి ఒక్క ఇన్నింగ్స్ మాత్రమే దక్కింది. ఆ ఇన్నింగ్స్‌లో సెంచరీ చేశాడు. స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ (ూఇఖతీ గ్రాఫ్‌వశ్రీ)ను ఆరో స్థానంలో పంపే అవకాశం ఉంది.పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా నితీశ్ కుమార్ రెడ్డి (ఆడటం ఖాయంగా కనిపిస్తోంది. వేగంగా పరుగులు చేయడంతో పాటు ఆఫ్ స్పిన్ కూడా వేసే నమన్ ధీర్)కు కూడా చోటు దక్కవచ్చు.బౌలింగ్ విభాగం..భారత స్క్వాడ్‌లో ఏకైక స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ (ఖబశ్రీనవవజూ ్ఘఝఖజ). తొలి వన్డేలో అతడు ఆడే అవకాశం ఉంది. కుల్దీప్ స్పిన్‌కు కివీస్ బ్యాటర్లు ఇబ్బంది పడవచ్చు. పేస్ విభాగంలో అనుభవజ్ఞుడైన మహమ్మద్ సిరాజ్ తో పాటు గుర్నూర్ బ్రార్ ()కు చోటు దక్కవచ్చు. గుర్నూర్ ఉండటం వల్ల బ్యాటింగ్ డెప్త్ కూడా పెరుగుతుంది.

ఇదేందయ్యా రోహిత్.. కివీస్ గడ్డపై ఇంకా ఆ రికార్డ్ లేదా



ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్, న్యూజిలాండ్ వన్డే సిరీస్ ప్రారంభం కాబోతోంది. తొలి వన్డే నవంబర్ 4, 2026న ఈడెన్ పార్క్‌లో జరుగుతుంది. భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ పైనే అందరి చూపు ఉంది. 2027 వన్డే వరల్డ్ కప్‌కు సిద్ధమయ్యేందుకు, రిథమ్ అందుకునేందుకు ఈ సిరీస్‌ను అతడు సద్వినియోగం చేసుకోవాలని చూస్తున్నాడు.కివీస్‌పై ఓవరాల్ వన్డే రికార్డ్..న్యూజిలాండ్‌పై రోహిత్ 34 వన్డేలు ఆడి 1,134 పరుగులు చేశాడు. సగటు 36.58 కాగా, స్ట్రైక్ రేట్ 85.26. ఇందులో 2 సెంచరీలు, 6 అర్ధ సెంచరీలు ఉన్నాయి.న్యూజిలాండ్ గడ్డపై రికార్డ్..

కివీస్ గడ్డపై రోహిత్ 14 వన్డేలు ఆడి 437 పరుగులు చేశాడు. సగటు 36.42, స్ట్రైక్ రేట్ 72.95. ఆసక్తికరంగా, న్యూజిలాండ్‌లో అతడు ఇప్పటివరకు ఒక్క వన్డే సెంచరీ కూడా చేయలేదు. అయితే నాలుగు అర్ధ సెంచరీలు సాధించాడు.న్యూజిలాండ్‌పై రోహిత్ చేసిన రెండు వన్డే సెంచరీలూ భారత గడ్డపైనే వచ్చాయి. 2017లో కాన్పూర్‌లో 147 పరుగులు, 2023లో ఇండోర్‌లో 101 పరుగులు చేశాడు. ఇప్పుడు కివీస్ గడ్డపై తొలి వన్డే శతకం కోసం హిట్‌మ్యాన్ ఎదురుచూస్తున్నాడు.

డీమార్ట్‌లో తక్కువ ధరకే సరుకులు కొనాలంటే ఏం రోజు వెళ్తే మంచిది?



నెలవారీ నిత్యావసర సరుకులు కొనుగోలు చేయాలంటే చాలామందికి ముందుగా గుర్తుకొచ్చే పేరు డీమార్ట్. బియ్యం, పప్పులు, నూనె నుంచి సబ్బులు, డిటర్జెంట్లు, టూత్‌పేస్ట్‌ల వరకు ఎన్నో వస్తువులు ఒకే చోట లభించడంతో వినియోగదారులు ఈ స్టోర్లకు ప్రాధాన్యం ఇస్తుంటారు. అయితే డీమార్ట్‌కు ఏ రోజు వెళ్తే తక్కువ రద్దీ ఉంటుంది? ఏ సమయంలో షాపింగ్ చేస్తే సౌకర్యంగా ఉంటుంది? నిజంగా డబ్బు ఆదా చేయాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఇప్పుడు తెలుసుకుందాం.

డీమార్ట్‌లో ప్రశాంతంగా షాపింగ్ చేయాలనుకునే వారు సాధ్యమైనంతవరకు సోమవారం నుంచి గురువారం మధ్యలో వెళ్లడాన్ని పరిశీలించవచ్చు. ముఖ్యంగా ఉదయం స్టోర్ తెరిచిన తర్వాత లేదా రద్దీ తక్కువగా ఉండే సమయంలో వెళ్లడం వల్ల బిల్లింగ్ కౌంటర్ల వద్ద ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం తగ్గవచ్చు. అయితే అన్ని స్టోర్లలోనూ ఇదే పరిస్థితి ఉంటుందని చెప్పలేం. ప్రాంతం, స్థానిక కొనుగోళ్ల తీరు, పండుగలు, సెలవులను బట్టి రద్దీ మారుతుంది. అందువల్ల మీకు దగ్గరలోని స్టోర్‌కు వెళ్లే సమయాన్ని వీలైతే ముందుగానే ప్లాన్ చేసుకోవడం మంచిది.నెల చివర్లో వెళ్తే ఎక్కువ డిస్కౌంట్లు వస్తాయా?డీమార్ట్‌లో నెల చివరి రోజుల్లోనే ఎక్కువ డిస్కౌంట్లు లభిస్తాయని చాలామంది భావిస్తుంటారు. అయితే ప్రతి నెల చివరి తేదీల్లోనే ప్రత్యేక ఆఫర్లు ఉంటాయని నిర్ధారించే అధికారిక సమాచారం ఏమి ఉండదు. కొన్ని ఉత్పత్తులపై ప్రత్యేక ధరలు, బహుళ ప్యాక్‌లపై తగ్గింపులు, అదనపు వస్తువులు ఉచితంగా ఇచ్చే ఆఫర్లు వివిధ సమయాల్లో కనిపించవచ్చు. అందుకే నెల చివరి వరకు వేచి ఉండటం కంటే, మీకు అవసరమైన వస్తువుల ధరలను ఎప్పటికప్పుడు పరిశీలించడం ప్రయోజనకరం.వీకెండ్‌లో షాపింగ్ చేయడం మంచిదేనా?శనివారం, ఆదివారం రోజుల్లో ఉద్యోగాలు చేసే వారు, కుటుంబాలతో షాపింగ్‌కు వచ్చే వారు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. అందువల్ల కొన్ని స్టోర్లలో రద్దీ పెరగవచ్చు. ముఖ్యంగా పండుగలకు ముందు, నెలవారీ సరుకులు కొనుగోలు చేసే సమయాల్లో ఈ పరిస్థితి కనిపించవచ్చు.వీకెండ్‌లోనే వెళ్లాల్సి వస్తే వీలైనంత త్వరగా వెళ్లడం, ముందుగానే షాపింగ్ జాబితా సిద్ధం చేసుకోవడం మంచిది. అయితే వీకెండ్‌లోనే మంచి ఆఫర్లు ఉంటాయని లేదా ఆ రోజుల్లో ధరలు ఉంటాయని నిర్ధారించలేం. ఆఫర్లు ఉత్పత్తిని బట్టి మారుతుంటాయి.

దీపావళి.. పటాకుల ప్రమాదాలకు ఇన్సూరెన్స్ వర్తిస్తుందా? క్లెయిమ్ విధానం ఏంటి?



దీపావళి భారతదేశం అంతటా అత్యంత ప్రజాదరణ పొందిన పండుగ, నిని కోట్లాది మంది ప్రజలు ఎంతో ఉత్సాహంతో జరుపుకుంటారు. దీపావళి పండుగ అంటే కేవలం టపాసులు కాల్చడం, కొత్త బట్టలు వేసుకోవడం మాత్రమే కాదు. ఇందులో ఆనందంతో పాటు అంతే ప్రమాదం కూడా ఉంటుంది. ముఖ్యంగా దీపావళి పండుగ సమయంలో టపాసులు పేలడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఈ ప్రమాదాల వల్ల మీకు గాయాలు కావచ్చు. అలాగే వైద్య చికిత్స కూడా అవసరం కావచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో టపాసుల ప్రమాదాలకు బీమా వర్తిస్తుందో లేదో తెలుసుకోవడం చాలా ముఖ్యం.
బాణసంచా ప్రమాదాలకు బీమా సౌకర్యం ఉందా?
చాలా మంది బాణసంచా సంబంధిత ప్రమాదాలకు బీమాను క్లెయిమ్ చేసుకోవచ్చని అనుకుంటారు. అయితే, అది నిజం కాదు. మీరు తీసుకున్న బీమా రకాన్ని బట్టి, మీకు ఏ రకమైన సమస్యలు, ప్రమాదాలకు కవరేజ్ లభిస్తుందో నిర్ణయించవచ్చు.
స్వల్పకాలిక బాణసంచా బీమా పథకాలు:
అందుకే స్వల్పకాలిక పటాకుల బీమా పథకాలు ఉన్నాయి. దీనికోసం సాధారణ ఆరోగ్య బీమా, ప్రమాద బీమా పథకాలను పరిగణనలోకి తీసుకోవడం ముఖ్యం. పటాకుల ప్రమాదాల వల్ల కలిగే నష్టాలకు మీరు గృహ బీమా ద్వారా కూడా ప్రయోజనాలను పొందవచ్చు. ప్రతి పథకం విభిన్న రకాల కవరేజీని, ప్రత్యేక ఫీచర్లను అందిస్తుంది.దీపావళి భారతదేశం అంతటా అత్యంత ప్రజాదరణ పొందిన పండుగ, నిని కోట్లాది మంది ప్రజలు ఎంతో ఉత్సాహంతో జరుపుకుంటారు. దీపావళి పండుగ అంటే కేవలం టపాసులు కాల్చడం, కొత్త బట్టలు వేసుకోవడం మాత్రమే కాదు. ఇందులో ఆనందంతో పాటు అంతే ప్రమాదం కూడా ఉంటుంది. ముఖ్యంగా దీపావళి పండుగ సమయంలో టపాసులు పేలడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఈ ప్రమాదాల వల్ల మీకు గాయాలు కావచ్చు. అలాగే వైద్య చికిత్స కూడా అవసరం కావచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో టపాసుల ప్రమాదాలకు బీమా వర్తిస్తుందో లేదో తెలుసుకోవడం చాలా ముఖ్యం.
బాణసంచా ప్రమాదాలకు బీమా సౌకర్యం ఉందా?
చాలా మంది బాణసంచా సంబంధిత ప్రమాదాలకు బీమాను క్లెయిమ్ చేసుకోవచ్చని అనుకుంటారు. అయితే, అది నిజం కాదు. మీరు తీసుకున్న బీమా రకాన్ని బట్టి, మీకు ఏ రకమైన సమస్యలు, ప్రమాదాలకు కవరేజ్ లభిస్తుందో నిర్ణయించవచ్చు.స్వల్పకాలిక బాణసంచా బీమా పథకాలు:అందుకే స్వల్పకాలిక పటాకుల బీమా పథకాలు ఉన్నాయి. దీనికోసం సాధారణ ఆరోగ్య బీమా, ప్రమాద బీమా పథకాలను పరిగణనలోకి తీసుకోవడం ముఖ్యం. పటాకుల ప్రమాదాల వల్ల కలిగే

తొలి రౌండ్ వేలంలో ఐదుగురు.. నలుగురు మనోళ్లే..!



మహిళల ప్రీమియర్ లీగ్ 2027 మినీ-వేలం కోసం సన్నాహాలు ప్రారంభమయ్యాయి. కేరళలోని కొచ్చిలో ఉన్న గ్రాండ్ హయత్ హోటల్‌లో రేపు (అక్టోబర్ 28) సాయంత్రం జరగనున్న ప్లేయర్స్ వేలంలో మొత్తం 146 మంది మహిళా క్రికెటర్ల పేర్లను ప్రకటించనున్నారు.ఈ 146 మంది ఆటగాళ్లలో, మొదటి సెట్‌లో 6 మంది ఆటగాళ్లను ఎంపిక చేశారు. అంటే, మొదట ఈ ఆరుగురు ఆటగాళ్ల కోసం బిడ్డింగ్ జరుగుతుంది, ఆ తర్వాత ఆల్‌రౌండర్లు మరియు వికెట్ కీపర్ల కోసం వేలం ప్రక్రియ నిర్వహించబడుతుంది. దానికి అనుగుణంగా, మొదటి రౌండ్ బిడ్డింగ్‌లో కనిపించే 6 మంది ఆటగాళ్ల జాబితా ఇక్కడ ఉంది.సోఫియా డంక్లీ: ఇంగ్లండ్ విధ్వంసకర బ్యాట్స్‌మన్ సోఫియా డంక్లీ, 50 లక్షల రూపాయల కనీస ధర్వంసకర బ్యాట్స్‌మన్ సోఫియా డంక్లీ, 50 లర రూ. 40 లక్షలుగా ప్రకటించింది. గత సీజన్‌లో ముంబై ఇండియన్స్ జట్టులో ఉన్న కమలినీ, ఈసారి తన కనీస ధ్వంసకర బ్యాట్స్‌మన్ సోఫియా డంక్లీ, 50 లతో వేలం జాబితాలో చేర్చబడింది. గతంలో గుజరాత్ జెయింట్స్ తరఫున ఆడిన డంక్లీ, వేలం తొలి జాబితాలో ఉంది.గుణాలన్ కమలినీ: భారతదేశపు ప్రతిభావంతురాలైన యువ క్రీడాకారిణి గుణాలన్ కమలినీ ఈసారి కొత్త జట్టులో చేరే అవకాశం ఉంది.

ధంతేరస్‌కు ముందు పడిపోయిన బంగారం, వెండి ధరలు..



ధంతేరస్‌కు, దీపావళి పండుగలకు ముందు పసిడి ప్రియులకు ఊరట లభించింది. రికార్డ్ స్థాయిల నుంచి బంగారం, వెండి ధరలు భారీగా పడిపోయాయి. పండుగ వేళ ఆభరణాలు లేదా పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి ఇది మంచి అవకాశమా లేక ధరలు మరింత తగ్గే వరకు వేచి చూడాలా అనే దానిపై మార్కెట్ నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు.ధరల్లో భారీ పతనం:మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ)లో బంగారం ధరలు ఒక్కసారిగా క్షీణించి, రూ.1.40 లక్షల దిగువకు పడిపోయాయి. అలాగే వెండి ధరలు కూడా భారీగా పడిపోయి కిలోకి సుమారు రూ.1.80 లక్షల దిగువకు చేరాయి. జనవరి నెలలో నమోదైన గరిష్ట రికార్డులతో పోలిస్తే వెండి మరియు బంగారం ధరలు గణనీయంగా తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న పరిణామాలు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల అంచనాలు ఈ ధరల తగ్గుదలకు ప్రధాన కారణాలుగా నిపుణులు పేర్కొంటున్నారు.

ఇప్పుడు కొనాలా? వేచి చూడాలా?కొనుగోలుదారులకు అనుకూలం: ధంతేరస్ సందర్భంగా బంగారం లేదా వెండి కొనుగోలు చేయాలని భావించే వారికి ప్రస్తుత ధరల తగ్గుదల మంచి ఊరటని ఇస్తుంది. రికార్డ్ గరిష్ట ధరలతో పోలిస్తే ఇప్పుడు రేట్లు తక్కువగా ఉండటంతో వినియోగదారులు ముందుకు వస్తున్నారు.మార్కెట్ నిపుణుల సలహా: నిపుణుల అభిప్రాయం ప్రకారం, పండుగ రోజు ఒక్కరోజే మొత్తం కొనుగోలు చేయకుండా, అవసరాన్ని బట్టి విడతలవారీగా కొనుగోలు చేయడం శ్రేయస్కరం. ఇది మార్కెట్ హెచ్చుతగ్గుల నుంచి రక్షణ కల్పిస్తుంది. దీపావళి, ధంతేరస్ వేళ బంగారం, వెండి కొనుగోలు చేయాలనుకునే వారికి ఈ ధరల సవరణ ఒక మంచి కొనుగోలు అవకాశాన్ని అందిస్తోందని అక్టోబర్‌లో వెండి ఫ్యూచర్లు సుమారు 20 శాతం, బంగారం ఫ్యూచర్లు దాదాపు 7 శాతం పడిపోయిన తీవ్రమైన దిద్దుబాటు తర్వాత ఈ పతనం చోటుచేసుకుంది. వినియోగదారులు లోహం స్వచ్ఛతను కూడా తనిఖీ చేయాలి. ఆభరణాల కోసం సాధారణంగా 22-క్యారెట్ల బంగారాన్ని ఉపయోగిస్తున్నప్పటికీ, డిజైన్ల కోసం 18-క్యారెట్ల బంగారం ప్రజాదరణ పొందుతోంది. కొనుగోలు చేసే ముందు, దీ×ూ హాల్‌మార్క్ స్వచ్ఛత మార్కింగ్, ఆరు అంకెల హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ (ఎఖ×ణ) కోడ్‌ను తనిఖీ చేయండి. దీ×ూ కేర్ యాప్ ద్వారా ఎఖ×ణని ధృవీకరించుకోవచ్చు.చెప్పవచ్చు.అక్టోబర్‌లో వెండి ఫ్యూచర్లు సుమారు 20 శాతం, బంగారం ఫ్యూచర్లు దాదాపు 7 శాతం పడిపోయిన తీవ్రమైన దిద్దుబాటు తర్వాత ఈ పతనం చోటుచేసుకుంది. వినియోగదారులు లోహం స్వచ్ఛతను కూడా తనిఖీ చేయాలి. ఆభరణాల కోసం సాధారణంగా 22-క్యారెట్ల బంగారాన్ని ఉపయోగిస్తున్నప్పటికీ, డిజైన్ల కోసం 18-క్యారెట్ల బంగారం ప్రజాదరణ పొందుతోంది. కొనుగోలు చేసే ముందు, దీ×ూ హాల్‌మార్క్ స్వచ్ఛత మార్కింగ్, ఆరు అంకెల హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ (ఎఖ×ణ) కోడ్‌ను తనిఖీ చేయండి. దీ×ూ కేర్ యాప్ ద్వారా ఎఖ×ణని

ఆ టాలీవుడ్ హీరో అంటే చాలా ఇష్టం..



తెలుగు సినిమా పరిశ్రమలో వరుస అవకాశాలతో దూసుకుపోతోంది యంగ్ హీరోయిన్ రితికా నాయక్. విశ్వక్ సేన్ 'అశోకవనంలో అర్జున కల్యాణం'తో తెలుగు ఆడియెన్స్ ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత నానితో కలిసి హాయ్ నాన్న అనే సినిమాలో యాక్ట్ చేసింది. ఇక తేజ సజ్జా తో కలిసి రితికా నటించిన మిరాయ్ సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఏకంగా రూ.300 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. మిరాయ్ సినిమాతో పాన్ ఇండియా రేంజ్ లో ఫేమస్ అయిపోయింది రితిక. ఇక ఆ మధ్యన వరుణ్ తేజ్ తో కలిసి ఆమె నటించిన కొరియన్ కనకరాజు కూడా సూపర్ హిట్ గా నిలిచింది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేతిలో పలు క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి. అందులో సందీప్ కిషన్ పవర్ పేట ఒకటి కాగా, డ్యూయెట్ అనే ఓ తమిళ బైలింగువల్ సినిమా కూడా ఉంది. ప్రస్తుతం ఈ సినిమాల షూటింగుల్లో బిజీగా ఉంటోంది రితికా నాకక్. ఇదిలా ఉంటే మంగళవారం (అక్టోబర్ 27) రితికా నాయక్ పుట్టిన రోజు. ఈ నేపథ్యంలో పలువురు సినీ ప్రముఖులు, సినీ అభిమానులు, నెటిజన్లు ఈముద్దుగుమ్మకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇదే క్రమంలో రితికాకు సంబంధించిన కొన్ని ఆసక్తికర విషయాలు మరోసారి నెట్టింట వైరలవుతున్నాయి. అలాగే గతంలో కొన్ని ఇంటర్వ్యూల్లో ఆమె చెప్పిన మాటలు కూడా మరోసారి తెర మీదకు వస్తున్నాయి'నాకు అందమైన రూపం ఉందని మాత్రమే కాకుండా.. 'బాగా నటిస్తుంది' అని ప్రేక్షకులు అనుకోవాలన్నదే నా లక్ష్యం. అన్ని రకాల పాత్రల్లోనూ నటించాలని ఉంది. ఒక్క తరహా పాత్రలకే పరిమితం కావడం నాకు ఇష్టం లేదు' అని ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది రితిక. మీ క్రష్ ఎవరని రితికాను ఓ సందర్భంలో అడగ్గా.. తనకు అల్లు

రిలీజ్‌కు ముందే 'రామాయణం' రికార్డులు



రణబీర్ కపూర్, సాయి పల్లవి, యష్ ప్రధాన పాత్రలలో నటించిన 'రామాయణం' చిత్రం, విడుదలకు ముందే అడ్వాన్స్ బుకింగ్‌లలో కొత్త రికార్డు సృష్టించింది. ఈ సినిమా విడుదలకు కేవలం కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉండగా, ఈ చిత్రం అడ్వాన్స్ టికెట్ అమ్మకాలలో రూ. 100 కోట్ల మార్కును దాటింది. సినిమా విడుదలకు ముందే అడ్వాన్స్ టికెట్ల ద్వారా 100 కోట్లు సంపాదించిన చిత్రాలు చాలా తక్కువ ఉన్నాయి. ఇప్పుడు 'రామాయణం' కూడా ఆ జాబితాలో చేరింది. 'రామాయణం' సినిమా గురువారం అంటే నవంబర్ 5న విడుదల కానుంది. దసరా పండుగకు కొద్ది రోజుల ముందే ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్ ప్రారంభమైంది. 'రామాయణం' సినిమా అడ్వాన్స్ బుకింగ్ 15 రోజుల ముందే మొదలవడం సినిమాకు పెద్ద అడ్వాంటేజ్ గా మారింది. తొలి కొన్ని రోజులు ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్ కాస్త నెమ్మదిగా సాగింది. కానీ రోజులు గడిచేకొద్దీ సినిమాపై ఆసక్తి పెరిగి, అడ్వాన్స్ బుకింగ్ భారీగా జరుగుతోంది. మొదట్లో ముంబై, ఢిల్లీ వంటి ప్రాంతాల్లో మాత్రమే అడ్వాన్స్ బుకింగ్ ప్రారంభించారు. అది కూడా పరిమిత స్క్రీన్లకు మాత్రమే. చాలా సింగిల్-స్క్రీన్, చిన్న సెంటర్లలో గత వారం వరకు అడ్వాన్స్ బుకింగ్ ప్రారంభం కాలేదు. దీనికి కారణం, సినిమా పంపిణీదారు అయిన ధర్మ ప్రొడక్షన్స్, అధిక ఆదాయ వాటా కోసం ఎగ్జిబిటర్లతో చర్చలు జరపడమే. ఆ తర్వాత గత శుక్రవారం ఒప్పంద సంక్షోభం పరిష్కారం కావడంతో, వారాంతానికి చాలా థియేటర్లలో స్క్రీన్లను జోడించారు.గత మూడు రోజులుగా 'రామాయణం' సినిమా ప్రపంచవ్యాప్త అడ్వాన్స్ అమ్మకాలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా లాస్ ఏంజిల్స్‌లో సినిమా ప్రీమియర్ షో జరిగిన తర్వాత, అమెరికాలో టికెట్ల అమ్మకాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. మంగళవారం ఉదయానికల్లా, ఈ సినిమా స్క్రీన్ల సంఖ్య 5000 దాటింది. ఇందులో, కేవలం గత 24 గంటల్లోనే 1500కు పైగా స్క్రీన్లు కొత్తగా చేరాయి. విడుదలకు రెండు రోజుల ముందు, నవంబర్ 3వ తేదీ ఉదయానికల్లా, ఈ చిత్రం భారతదేశంలో అడ్వాన్స్ అమ్మకాల ద్వారా రూ. 58 కోట్ల వసూళ్లు వచ్చాయి.. ఇందులో మొదటి రోజే జరిగిన అడ్వాన్స్ బుకింగ్‌ల ద్వారా వచ్చిన రూ. 27 కోట్ల ఆకట్టుకునే వసూళ్లు కూడా ఉన్నాయి. విశేషం ఏమిటంటే, విడుదలైన మొదటి రోజే కాకుండా, వారాంతం మొత్తం మీద కూడా భారీ డిమాండ్ ఉంది. ఇప్పటివరకు, కేవలం 2వ, 3వ రోజుల

వరుసగా ఆరు ఫ్లాపులు.. అయినా చేతిలో ఏకంగా అరడజను సినిమాలు..



హీరోలతో పోల్చితే సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్ల కెరీర్ చాలా తక్కువగా ఉంటుంది. వరుసగా రెండు, మూడు ఫ్లాపులు పడితే చాలు హీరోయిన్లకు అవకాశాలు కరవుపుతాయి. ఫలితంగా సినిమా ఇండస్ట్రీ నుంచి ఫేడవుట్ అయిపోతారు. అయితే టాలీవుడ్ హీరోయిన్ నిధి అగర్వాల్ ఇందుకు

హైదారాబాద్ లో పుట్టి బెంగళూరులో పెరిగింది నిధి అగర్వాల్. మోడల్ గా కెరీర్ ప్రారంభించిన ఈ ముద్దుగుమ్మ 2017లో మున్నా మైఖెల్ అనే హిందీ సినిమాతో వెండితెరకు పరిచయమైంది. ఆ తర్వాత తెలుగు ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది.హైదారాబాద్ లో పుట్టి బెంగళూరులో పెరిగింది నిధి అగర్వాల్. మోడల్ గా కెరీర్ ప్రారంభించిన ఈ ముద్దుగుమ్మ 2017లో మున్నా మైఖెల్ అనే హిందీ సినిమాతో వెండితెరకు పరిచయమైంది. ఆ తర్వాత తెలుగు ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. 2018లో అక్కినేని నాగ చైతన్య నటించిన సవ్యసాచి సినిమాతో తెలుగు ఆడియెన్స్ ను పలకరించింది నిధి. ఈ సినిమా బాగా ఆడడంతో ఈ ముద్దుగుమ్మకు వరుసగా అవకాశాలు క్యూ కట్టాయి. అక్కినేని అఖిల్ తో నటించిన మిస్టర్ మజ్ను నిరాశపరిచినా ఇస్మార్ట్ శంకర్ ఈ బ్యూటీకి మంచి క్రేజ్ తీసుకొచ్చింది.2018లో అక్కినేని నాగ చైతన్య నటించిన సవ్యసాచి సినిమాతో తెలుగు ఆడియెన్స్ ను పలకరించింది నిధి. ఈ సినిమా బాగా ఆడడంతో ఈ ముద్దుగుమ్మకు వరుసగా అవకాశాలు క్యూ కట్టాయి. అక్కినేని అఖిల్ తో నటించిన మిస్టర్ మజ్ను నిరాశపరిచినా ఇస్మార్ట్ శంకర్ ఈ బ్యూటీకి మంచి క్రేజ్ తీసుకొచ్చింది. ఇస్మార్ట్ శంకర్ సినిమాలో నిధి అందం, అభినయానికి అందరూ ఫిదా అయిపోయారు. సినిమా కూడా బ్లాక్ బస్టర్ కావడంతో ఈ ముద్దుగుమ్మ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు వచ్చాయి.ఇస్మార్ట్ శంకర్ సినిమాలో నిధి అందం, అభినయానికి అందరూ ఫిదా అయిపోయారు. సినిమా కూడా బ్లాక్ బస్టర్ కావడంతో ఈ ముద్దుగుమ్మ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. ఇస్మార్ట్ శంకర్ తర్వాత సుమారు 6 సినిమాల్లో నటించింది నిధి. అందులో పవన్, ప్రభాస్ సినిమాలు కూడా ఉన్నాయి. కానీ ఈ సినిమాలేవీ పెద్దగా ఆడలేదు. అయితే ఇప్పటికీ ఈ బ్యూటీ చేతిలో సుమారు అరడజను సినిమాలు ఉన్నాయి. ఇస్మార్ట్ శంకర్ తర్వాత

నిహారికలాంటి ప్రొడ్యూసర్‌ని నా కెరీర్‌లోనే చూడలేదు..




నిహారిక కొణిదెల పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, మాక్సిమం సిటీ స్టూడియోస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తోన్న చిత్రం పాకెట్ రాకెట్స్. రుద్ర అత్రి దర్శకత్వం వహిస్తున్నారు. పద్మజ కొణిదెల, రాహుల్ రాఘవేంద్ర, రాహుల్ నిమ్మకూరి నిర్మాతలు. డిసెంబర్ 11న సినిమా విడుదలకానుంది. యూత్ ఫుల్ ఎంటర్టైనర్‌గా రానున్న ఈ మూవీలో త్రినాథ్ వర్మ (కమిటీ కుర్రోళ్ళు ఫేమ్) , నిర్మల్ (డెబ్యూ) హీరోలుగా... శ్రియా కొంతం (శుభం ఫేమ్) హీరోయిన్‌గా .. జేడీ చక్రవర్తి ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. గ్యాబ్లింగ్ చుట్టూ తిరిగే ఈ సినిమా నుంచి మంగళవారం రోజున ది ఫస్ట్ హ్యాండ్ అంటూ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన పాత్రికేయుల సమావేశంలో.. నిహారిక కొణిదెల మాట్లాడుతూ .. "పాకెట్ రాకెట్స్' చిత్రాన్ని జులైలో ప్రారంభించాం. రుద్రతో మాకు ఎన్నో ఏళ్ల నుంచి పరిచయం ఉంది. టీజర్ అందరికీ నచ్చే ఉంటుందని భావిస్తున్నాను. అంజి, ఏసు, జేడీ గారి పాత్రలు అద్భుతంగా ఉంటాయి. ఆరు నెలల్లో సినిమాని పూర్తి చేసి, రిలీజ్ చేస్తున్నాం. డిసెంబర్ 11న మా చిత్రం రాబోతోంది. ఇక రిలీజ్ వరకు మేమంతా మీ సోషల్ మీడియాలోకి, మీ ఇంట్లోకి వచ్చేస్తాం' అని అన్నారు.జేడీ చక్రవర్తి మాట్లాడుతూ .. "పాకెట్ రాకెట్స్' సినిమా కోసం నేను అక్టోబర్‌లో షూట్ చేశాను. నవంబర్‌లో టీజర్ అన్నారు, డిసెంబర్‌లో రిలీజ్ చేస్తున్నారు. నా లైఫ్‌లో నిహారిక లాంటి గ్రేట్ ప్రొడ్యూసర్‌ని చూడలేదు. ఈ సినిమా స్క్రీన్‌ప్లే మన్యం రమేష్ గారు పెంచారు. రుద్ర గారు ఏం తీశారు, ఎంత గొప్పగా చేశారు అన్నది థియేటర్లోనే చూసి తెలుసుకోండి. ఈ సినిమా డిసెంబర్ 11న రాబోతోంది. అందరూ తప్పకుండా చూడండి' అని అన్నారు. దర్శకుడు రుద్ర అత్రి మాట్లాడుతూ .. "పాకెట్ రాకెట్స్' టీజర్ అందరికీ నచ్చే ఉంటుందని ఆశిస్తున్నాను. నాకు ఇంతలా సపోర్ట్ చేసిన నిహారిక గారికి థాంక్స్. నా టీం ఇచ్చిన సపోర్ట్ వల్లే సినిమాని ఇంత వేగంగా పూర్తి చేయగలిగాను. నాకు సపోర్ట్ చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్' అని అన్నారు.మ్యూజిక్ డైరెక్టర్ గ్యానీ మాట్లాడుతూ.. "పాకెట్ రాకెట్స్' టీజర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాను. సినిమా బాగా వచ్చింది. అందరూ ప్రాణం పెట్టి పని చేశారు. డిసెంబర్ 11న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు. త్రినాథ వర్మ మాట్లాడుతూ.. "పాకెట్ రాకెట్స్'లో నేను అంజి అనే పాత్రలో కనిపిస్తాను. జీవితాన్ని మార్చుకోవాలని, అవకాశం రావాలని తపన పడే కుర్రాడి పాత్ర. నా జీవితంలోని పాత్రకు కనెక్ట్ అయ్యాను. నన్ను మళ్లీ హీరోగా నిలబెట్టిన నిహారిక గారు, మన్యం రమేష్ గారికి థాంక్స్. ఇద్దరు కుర్రాళ్లు తమ జీవితాల్ని

చివరకు ఆమె కూడా నన్ను మోసం చేసింది

యూట్యూబర్, నటుడు ప్రసాద్ బెహరా తన జీవితంలోని కొన్ని చీకటి అధ్యాయాలను, ముఖ్యంగా విడాకుల అనంతర కాలంలో తాను అనుభవించిన ఒంటరితనం, ఆ తర్వాత ఒక పనిమనిషి వల్ల ఎదురైన నమ్మక ద్రోహం గురించి ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఈ అనుభవాలు తన జీవితం, మనుషులపై నమ్మకం, ఆర్థికపరమైన దృక్పథాన్ని ఎలా మార్చివేశాయో స్పష్టం చేశారు. విడాకుల తర్వాత తాను తీవ్రమైన ఒంటరితనాన్ని ఎదుర్కొన్నానని ప్రసాద్ బెహరా తెలిపారు. ఈ పరిస్థితిలో తనకు తోడుగా, వినోదంగా ఉండేందుకు ఒక పనిమనిషిని నియమించుకున్నానని చెప్పారు. సాధారణంగా రూ. 3,000 జీతం అడిగిన ఆమెకు, తాను రూ. 6,000 జీతం ఇచ్చానని, తనతో మాట్లాడుతూ, తన వీధిలో జరిగిన కథలు చెప్పాలని కోరానని వివరించారు. ఆమెను కుటుంబ సభ్యురాలిగా చూసుకుంటూ, వారానికి ఒక కేజీ మటన్ కొనివ్వడం, వారానికి నాలుగు రెగ్యులర్ సీట్ల సినిమా టికెట్లను ఆమె కుటుంబ సభ్యులందరికీ ఇప్పించడం, సరుకులు, బియ్యం వంటివి కూడా స్టెప్ చేసి కొనిచ్చానని ప్రసాద్ పేర్కొన్నారు. ఆమెకు పని చాలా తక్కువ ఉండేదని, కేవలం ఇల్లు శుభ్రం చేసి, పాత్రలు తోమి, తనతో మాట్లాడుతూ ఉండటమే ఆమె పని అని ఆయన చెప్పారు.అయితే, ఒకరోజు తన ఖరీదైన వాచీలు -- నాలుగు కాస్టీ వాచీలతో పాటు ఒక ఆపిల్ వాచ్ -- కనిపించకుండా పోయాయని ప్రసాద్ బెహరా చెప్పారు. ఆపిల్ వాచ్‌ను ఆమె చీర కొంగున కట్టుకొని వెళ్తుండగా, సెక్యూరిటీ బజర్ మోగడంతో ఆమె దొరికిపోయిందని ఆయన వివరించారు. ఈ సంఘటన తర్వాత, ఆమె దొంగతనం పట్ల పశ్చాత్తాపపడకుండా, ఆ వస్తువులను కొన్న వ్యక్తి తనకు కేవలం రూ. 400 మాత్రమే ఇచ్చాడని ఆవేదన వ్యక్తం చేసిందని ప్రసాద్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ విషయం తనకు తీవ్రమైన ఆవేదన కలిగించిందని, "నాలా చూసుకునే తమ్ముడు నీకు దొరికితే వాడిని తీసుకురా, నీ తమ్ముడు కూడా నిన్ను అలా చూసుకొని ఉండడు" అని ఆమెతో చెప్పి, తన ఇంటి నుంచి వెళ్ళిపోవాలని కోరానని ఆయన గుర్తు చేసుకున్నారు.ఈ ఘటన ప్రసాద్ బెహరా జీవితంపై తీవ్ర ప్రభావం చూపిందని, అప్పటి నుంచి మనుషులను నమ్మడం మానేశానని తెలిపారు. ఇప్పుడు ఎవరైనా ప్రేమగా పలకరించినా, ఆహారం ఇచ్చినా



మమిత బైజు అసలు పేరు ఏంటో తెలుసా.?



ఇండస్ట్రీలో ఒక్క సినిమాతోనే ఓవర్‌నైట్ స్టార్‌డమ్ సంపాదించుకునే హీరోయిన్లు చాలా తక్కువ మంది ఉంటారు. అలాంటి వారిలో మలయాళ ముద్దుగుమ్మ మమిత బైజు ఒకరు. 'ప్రేమలు' సినిమాతో కుర్రకారుకు ఫేవరెట్‌గా మారిన ఈ బ్యూటీ.. ప్రస్తుతం దక్షిణాది చిత్ర పరిశ్రమలో వరుస అవకాశాలతో దూసుకుపోతోంది.తన అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులకు కూడా దగ్గరైన మమిత.. తాజాగా తన పేరు వెనుక ఉన్న ఆసక్తికరమైన కథను బయటపెట్టింది. అసలు తన పేరు మమిత కాదని, చిన్నప్పుడే జరిగిన ఓ పొరపాటు కారణంగా పేరు మారిపోయిందని వెల్లడించింది.సాధారణంగా పిల్లలకు పేరు పెట్టే విషయంలో తల్లిదండ్రులు ఎంతో ఆలోచిస్తారు. తమకు నచ్చిన పేరును ఎంతో ఇష్టంగా ఎంపిక చేసుకుంటారు. కానీ కొన్నిసార్లు చిన్న చిన్న పొరపాట్లు కూడా జీవితాంతం గుర్తుండిపోయేలా చేస్తాయి. మమిత బైజు విషయంలోనూ సరిగ్గా ఇదే జరిగింది. ఆమెకు తల్లిదండ్రులు మొదట పెట్టాలనుకున్న పేరు నమిత. అయితే జనన ధ్రువీకరణ పత్రంలో జరిగిన ఓ చిన్న తప్పిదం కారణంగా ఆ పేరు కాస్తా మమితగా మారిపోయింది. ఈ విషయాన్ని మమిత ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది.

సాధారణంగా పిల్లలకు పేరు పెట్టే విషయంలో తల్లిదండ్రులు ఎంతో ఆలోచిస్తారు. తమకు నచ్చిన పేరును ఎంతో ఇష్టంగా ఎంపిక చేసుకుంటారు. కానీ కొన్నిసార్లు చిన్న చిన్న పొరపాట్లు కూడా జీవితాంతం గుర్తుండిపోయేలా చేస్తాయి. మమిత బైజు విషయంలోనూ సరిగ్గా ఇదే జరిగింది. ఆమెకు తల్లిదండ్రులు మొదట పెట్టాలనుకున్న పేరు నమిత. అయితే జనన ధ్రువీకరణ పత్రంలో జరిగిన ఓ చిన్న తప్పిదం కారణంగా ఆ పేరు కాస్తా మమితగా మారిపోయింది. ఈ విషయాన్ని మమిత ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది.పుట్టిన సమయంలో తన తల్లిదండ్రులు నమిత అనే పేరును నిర్ణయించారని,

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.